తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
29 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 86
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## నేరుగా ఇంటికి చేరుకున్న కవిత

- తల్లిని ఆలింగనం చేసుకుని కన్నీటి పర్యంతం
- ఓదార్చిన బంధవులు.. సన్నిహితులు
- అన్నకెటిఆర్‌కు రాఖీ కట్టిన కవిత
- ఫామ్‌హౌజ్‌లో తండ్రి కెసిఆర్‌ను కలవనున్న కవిత

తరంగాలు-హైదరాబాద్,

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో తీహార్ జైలు నుంచి విడుదలై హైదరాబాద్ చేరుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నేరుగా హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ఇంటి వద్ద కవితకు దిష్టి తీసి అభిమానులు ఇంట్లోకి ఆహ్వానం పలికారు. ఇక బంధువులు, కుటుంబ సభ్యులు పూల వర్షం కురిపించి కవితకు ఘన స్వాగతం పలికారు. ఇంట్లోకి వెళ్లిన తర్వాత నేరుగా పూజ గదికి వెళ్లి దేవుళ్లకు దండం పెట్టుకున్నారు. కవితను కలిసిన వెంటనే తల్లి శోభ, ఇతర కుటుంబ సభ్యులు ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. -మిగతా 2 లో



# ఆక్రమణల కూల్చివేతలపై వెనక్కి తగ్గేది లేదు





- చెరువుల పరిరక్షణ తమ తొలి ప్రాధాన్యం
- జన్వాడా లీజుకు తీసుకున్నామని అప్పుడు ఎందుకు చెప్పలేదు
- పదేళ్లు మంత్రిగా పనిచేసిన కెటిఆర్‌కు అనుమతులు తెలియవా
- నా కుటుంబ కబ్జాలు ఉంటే నిర్భయంగా తెలియచేయండి
- నాలాలను కబ్జా చేసిన నేతలను కెసిఆర్ సస్పెండ్ చేయాలి
- హరీష్ రావు ముందుకు వస్తే చెరువలు పరిరక్షణ కమిటీ వేస్తా
- మీడియాతో ఇష్టాగోష్టిలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

తరంగాలు హైదరాబాద్,

హైదరాబాద్ మహానగరంలో హైడ్రా కూల్చివేతలపై రాజకీయ ప్రకంపనలు రేగుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఎప్పటికీ వెనక్కి తగ్గదని పూర్తి స్పష్టత ఇచ్చారు. తన మొదటి ప్రాధాన్యత చెరువులను -మిగతా 2 లో

## కోల్‌కతా హత్యాచార ఘటన విచారకరం



- నాగరిక సమాజం ఇలాంటివి అంగీకరించదు
- తొలిసారి స్పందిస్తూ తీవ్ర విచారం ప్రకటించిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ, కోల్‌కతాలో జరిగిన సంఘటనపై రాష్ట్రపతి ముర్ము విచారం వ్యక్తం చేస్తూ, మహిళలపై ఇలాంటి అఘాయిత్యాలను ఏ నాగరిక సమాజంలోనూ అనుమతించలేమని రాష్ట్రపతి అన్నారు. సమాజం కూడా నిజాయితీగా, న్యాయంగా ఉండేందుకు ఆత్మపరిశీలన చేసుకోవాలి. 2012లో ఢిల్లీ నిర్భయ కేసు మరువక ముందే.. దేశంలో లేక్కలేనన్ని అఘాయిత్యాలు జరుగుతుండటం బాధకరం అన్నారు. కోలకతాలో జరిగిన మరో అత్యంత దారుణమైన, హేయమైన చర్య అని రాష్ట్రపతి తీవ్ర ఆవేదన -మిగతా 2 లో



## బెంగాల్ తగలబడితే.. మీకూ నష్టమే


- అసోం తదితర రాష్ట్రాలను హెచ్చరించిన మమత
- రేపిస్టులకు ఉరిశిక్ష బిల్లును తీసుకు వస్తామని ప్రకటన

కోల్‌కతా,

కోల్‌కతాలో 31 ఏళ్ల వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటన పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీని, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) సర్కార్‌ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర పోలీసుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని సాక్ష్యాత్తు కలకత్తా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదిలా ఉంటే ప్రతిపక్ష పార్టీ బీజేపీ మమతా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. న్యాయం చేయాలని అక్కడి ప్రజలు చేస్తున్న ఆందోళనల్ని పోలీసులతో అణిచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుండటంపై బెంగాల్ ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ఇదిలా ఉంటే, తృణమూల్ విద్యార్థి విభాగం స్థాపించిన రోజుని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో మమతా బెనర్జీ ప్రతిపక్షాలకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. -మిగతా 2 లో

# మేనిఫెస్టో హామీలకు కాంగ్రెస్ మంగళం





- కత్తిమీద సాములా పంటలు పండించడం...విక్రయించడం
- రైతు వ్యతిరేక విధానాలు ఇప్పటికైనా వీడండి
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ

తరంగాలు-హైదరాబాద్,

మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ నేతలు మంగళం పాడారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవా చేశారు. అదే తీరుగా ఇప్పుడు మద్దతు ధర ప్రకారం పంటలు కొనుగోలు చేసే బాధ్యతను విస్మరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో పంటలు పండించడం, పండించిన పంటలను విక్రయించుకోవడం రైతన్నకు కత్తిమీద సాముగా మారిందన్నారు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలను వీడాలన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా పెసర కొనుగోలు -మిగతా 2 లో




## వేణుస్వామికి మహిళా కమిషన్ నోటీసులు

కమిషన్ తీరుపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్

వేణు స్వామికి నోటీసులు జారీ చేసిన మహిళా కమిషన్ పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వేణు స్వామిపై మహిళా కమిషన్ కు ఓ ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో మహిళా -మిగతా 2 లో

---

# తెలంగాణకు అక్కరలేని విగ్రహాలను తొలగిస్తాం



## మరోమారు హెచ్చరించిన కెటిఆర్

తరంగాలు-హైదరాబాద్,

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. సోనియాగాంధీని దెయ్యం, పిశాచి, బలి దేవత అని అన్న నువ్వా రాజీవ్ గాంధీ మీద ప్రేమ ఒలకబోసేది అని విమర్శించారు. దొడ్డి దారిన పీసీసీ ప్రెసిడెంట్ అయ్యి ఇవాళ రాజీవ్‌గాంధీ మీద నువ్వు ఒలకబోస్తున్న కపట ప్రేమ అసలు రంగు అందరికీ తెలుసని అన్నారు. నీ ఆలోచనల్లో కుసంస్కారం.. నీ మాటలు అష్ట వికారం అని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి కోసం నిర్ణయించిన స్థలంలో కాంగ్రెస్ నాయకుల విగ్రహాలు ఏంటని అడిగితే -మిగతా 2 లో

## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం

- ఏర్పాటుకు సంబంధించి భూమిపూజ
- డిసెంబర్ 9నాటికి విగ్రహావిష్కరణ
- పూజలో పాల్గొన్న సిఎం రేవంత్, మంత్రులు





హైదరాబాద్,

తెలంగాణ సచివాలయంలో డిసెంబర్ 9 నాటికి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే స్థలపరిశీలన చేసిన చోట విగ్రహం ఏర్పాటుకు పూనుకుంది. ఈ మేరకు బుధవారం భూమి పూజ నిర్వహించింది. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పక్రియ చేపట్టారు. వేదమంత్రాలుగా సాక్షింగా 11 గంటలకు రేవంత్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, -మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI TELTEL/2022/83463

## నేరుగా ఇంటికి చేరుకున్న కవిత

(మొదటి తరువాయి)

తల్లి శోభమ్మ పాదాలకు నమస్కరించి కవిత ఆశీర్వాదం తీసుకున్నారు. కూతురిని ఆప్యాయంగా హత్తుకున్నాక తల్లి శోభ కన్నీటి పర్యంతమయ్యారు. తల్లిని పట్టుకుని కవిత కూడా ఏడ్చారు. కుటుంబ సభ్యులు ఓదార్చారు. ఇక తన సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఆమె రాఖీ కట్టారు. ఢిల్లీ నుంచి శంషాబాద్‌కు చేరుకున్న కవితకు గులాబీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ఈ సందర్భంగా గులాబీ నేతలు, కార్యకర్తలు కవితపై పూలవర్షం కురిపించగా.. పార్టీ శ్రేణులకు కవిత అభివాదం చేశారు. పడికిలి బిగించి జై తెలంగాణ అంటూ నినదించారు. కార్యకర్తల జై తెలంగాణ నినాదాలతో ఎయిర్‌పోర్ట్ దద్దరిల్లింది. ఐదునెలల తర్వాత కవిత హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఆమె వెంట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, భర్త అనిల్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు ఉన్నారు. కవిత ఎయిర్‌పోర్ట్ నుంచి ర్యాలీగా బంజారాహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. గురువారం ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ చేరుకొని తండ్రి, కేసీఆర్‌ను కలుసుకోనున్నారు.

## బెంగాల్ తగలబడితే.. మీకూ నష్టమే

(మొదటి తరువాయి)

బెంగాల్‌లో అశాంతి ఇతర రాష్ట్రాలకు కూడా తీవ్ర పరిణామాలు కలిగిస్తుందని హెచ్చరించారు. 'గుర్తుంచుకోండి బెంగాల్ తగలబడితే, అస్సాం,బీహార్,జార్ఖండ్, ఒడిశా, ఢిల్లీ కూడా తగలబడుతాయి' అని హెచ్చరించారు. శాంతిభద్రతల రక్షణలో మమతా బెనర్జీ విఫలమైందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న తరుణంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేసింది. భారతదేశం, బంగ్లాదేశ్ మధ్య వ్యత్యాసాన్ని చూపుతూ రాష్ట్రాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. 'కొందరు ఇది బంగ్లాదేశ్ అని అనుకుంటున్నారు, దయచేసి గుర్తుంచుకోండి, నేను బంగ్లాదేశ్‌ను ప్రేమిస్తున్నాను, వారు మనలాగే మాట్లాడతారు, మరియు వారి సంస్కృతి మనది వలె ఉంటుంది, కానీ బంగ్లాదేశ్ ఒక ప్రత్యేక దేశం, మరియు భారతదేశం ప్రత్యేక దేశం' అని ఆమె చెప్పింది. పశ్చిమబెంగాల్‌లో ప్రశాంతతను తాము కోరుకుంటున్నామని మమతా బెనర్జీ అన్నారు. అత్యాచారాలకు పాల్పడే వారికి ఉరిశిక్ష పడాల్సిందేనన్నారు. వచ్చే వారంలోనే అసెంబ్లీ సమావేశాలను ఏర్పాటు చేసి, రేపిస్టులకు మరణశిక్ష పడేలా 10 రోజుల్లో బిల్లును ఆమోదిస్తామని తెలిపారు. బిల్లును గవర్నర్‌కు పంపిస్తామని, ఆయన ఆమోదించకుంటే రాజ్‌భవన్ ఎదుట బైఠాయింపు చేపడతామని చెప్పారు. 'బిల్లు ఆమోదించాల్సిందే. ఈసారి గవర్నర్ జవాబుదారీతనం నుంచి తప్పించుకోలేరు' అని మమత స్పష్టం చేశారు. 'టీఎంసీ ఈవెంట్‌ను ఆర్‌జీ కర్ డాక్టర్‌కు అంకితం చేస్తున్నాం. మేము న్యాయం కోరుకుంటున్నాం. కానీ బీజేపీ ఈరోజు బంద్‌కు పిలుపునిచ్చింది. వాళ్లు న్యాయం కోరుకోవడం లేదు. వాళ్లు కేవలం బెంగాల్‌ను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారు. బంద్‌కు మేము మద్దతివ్వం. బీజేపీ ఎన్నడూ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కనీసం మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామాకు డిమాండ్ చేయలేదు. 'నబన్నా అభియాన్ ర్యాలీ' ఫోటోలు చూశా. పరిస్థితిని సమర్ధవంతంగా అదుపు చేసిన పోలీసులకు నేను సెల్యూట్ చేస్తున్నాను' అని సీఎం అన్నారు

## వేణుస్వామికి మహిళా కమిషన్ నోటీసులు

(మొదటి తరువాయి)

కమిషన్ వేణుస్వామికి నోటీసులు జారీ చేయగా.. దానిని సవాల్ చేస్తూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు నాగచైతన్య శోభితలకు లేని సమస్య మీకెందుకంటూ ఫిలిం జర్నలిస్టులను ప్రశ్నించింది. మహిళా కమిషన్ నోటీసులు చెల్లవంటూ కోర్టు తీర్పు వెలువరించింది. కాగా.. సెలబ్రిటీ ఆస్ట్రాలజర్ గా పలువురు సినీ రాజకీయ సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాల గురించి జాతకాలు చెప్పి ఫేమస్ అయిన స్వామి మీద ఇటీవల ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. నాగచైతన్య, శోభిత ఎంగేజ్మెంట్ జరిగిన కొద్ది గంటల్లోనే వాళ్లు 2027 వరకే కలిసి ఉంటారని తర్వాత విడిపోతారని అంటూ వేణుస్వామి ఒక వీడియో రిలీజ్ చేశారు. ఈ కామెంట్ల మీద తెలుగు ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ తో పాటు దాని అనుబంధ సంస్థ తెలుగు ఫిలిం డిజిటల్ మీడియా అసోసియేషన్ తెలంగాణ స్టేట్ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరేళ్ల శారదను కలిసి ఫిర్యాదు చేశాయి. గతంలో కూడా ఆయన సినిమా రిలీజ్ ల గురించి, రాజకీయ ఫలితాల గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసి అపహాస్యం పాలైన బుద్ధి రాలేదని ఇప్పుడు నాగచైతన్య శోభిత వ్యక్తిగత వ్యవహారాలను రోడ్డుకి ఈడుస్తూ చేసిన వీడియో గురించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈ అంశం మీద వేణు స్వామికి మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. తనకు నోటీసులు ఇవ్వడాన్ని హైకోర్టులో వేణుస్వామి సవాల్ చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన హైకోర్టు.. ఈ మేరకు తీర్పు వెలువరించింది.

## తెలంగాణకు అక్కరలేని విగ్రహాలను తొలగిస్తాం

(మొదటి తరువాయి)

కారుకూతలు కూస్తావా అని నిలదీశారు. తెలంగాణ ఉద్యమం గుండెల్లో గునపాలు దించిన నీ చేతులతో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టినా అది అవమానమే అని విరుచుకుపడ్డారు. గాంధీ విగ్రహం గాడ్సే పెడితే ఎట్లుంటదో అట్లుంటది అని ఎద్దేవా చేశారు. తెలంగాణకు అక్కరకు రాని వాళ్ల బొమ్మలను తొలగిస్తాం అని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని మళ్లీ చెబుతున్నాం.. రాసి పెట్టుకో అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణ తల్లిని సమున్నతంగా ప్రతిష్టిస్తామని స్పష్టం చేశారు. కాగా, బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతున్నందుకే ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలపైనా కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తమ దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.

# ఆక్రమణల కూల్చివేతలపై వెనక్కి తగ్గేది లేదు

(మొదటి తరువాయి)

కాపాడటమేనని, పార్టీలతో సంబంధం లేదని చెప్పారు. హైడ్రా తన పని తాను చేసుకుంటూ పోతుందని ఆయన స్పష్టం చేశారు. ' ఓల్డ్ సిటీ కాదు ఏ సిటీ అయినా వెనక్కి తగ్గేది లేదు' అని హెచ్చరించారు. 'హైడ్రా హైదరాబాద్‌కు మాత్రమే ఇప్పటివరకు పరిమితం. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, చెరువులు నాళాలపై కూల్చివేతలకు తొలి ప్రాధాన్యత ఇస్తాం. నిబంధనలు పాటించని భవనాలను కూల్చివేస్తాం. తొలి కూల్చవేత మొదలుపెట్టిందే కాంగ్రెస్ నేత పల్లం రాజు నుంచేనని అన్నారు. కేటీఆర్ ఫామ్ హౌస్‌కి అనుమతి సర్పంచి నుంచి తీసుకున్నాం అని అంటున్నారు. సర్పంచ్ ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వరని మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కెటిఆర్‌కు తెలియదా అన్నారు.. జన్వాడ ఫామ్‌హౌస్ లీజుకు తీసుకున్నట్లు అఫిడవిట్‌లో కేటీఆర్ ఎందుకు ప్రస్తావించలేదు. నిర్మాణాలకు అధికారులే అనుమతి ఇస్తారు.. సర్పంచ్‌లు కాదని పదేళ్లు మంత్రిగా పనిచేసిన ఆయనకు తెలియదా?నా కుటుంబం కబ్జా చేసినట్లు కేటీఆర్ చూపిస్తే దగ్గరుండి కూల్చివేయిస్తా. విద్యా సంస్థల ముసుగులో కబ్జా చేస్తే ఊరుకోం అన్నారు. హైడ్రా కూల్చివేతలపై ఒత్తిళ్లు వస్తున్నాయి.. అయినా ఎదుర్కొంటాం.. వెనక్కి తగ్గేది లేదని సీఎం వ్యాఖ్యానించారు.ప్రజా ప్రయోజనాల కోసమే కూల్చివేతలు జరుగుతున్నాయి. గత పదేళ్లలో చెరువులను, నాలాలను కబ్జా చేసి కట్టినందుకు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి కేసీఆర్ సస్పెండ్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభించడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కేవలం ఐదు నెలల్లో కవితకు బెయిల్ ఎలా వచ్చిందని సందేహం వ్యక్తం చేశారు. మనీష్ సిసోడియాకు బెయిల్ రావడానికి 15 నెలలు సమయం పట్టిందని, సీఎం కేజ్రీవాల్‌కు ఇప్పటికీ బెయిల్ రాలేదని ఆయన ప్రస్తావించారు. కవితకు ఇంత త్వరగా బెయిల్ రావడానికి బీజేపీ మద్దతు ఉందని అనుకుంటున్నట్టు రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ కోసం బీఆర్ఎస్ పని చేసిందని, 8 సీట్లలో బీజేపీ గెలవడానికి హరీష్ రావు పనిచేశారని విమర్శించారు. బీజేపీ - బీఆర్ఎస్ ఒప్పందం ప్రకారమే కవితకు బెయిల్ వచ్చిందని అన్నారు. అక్రమ కట్టడాలపై ప్రజా కోర్టులోనే తేల్చుకుందామని రేవంత్ రెడ్డి అన్నారు. 'నా కుటుంబ సభ్యులకు చెందిన అక్రమ కట్టడాలు ఉంటే ఆధారాలు తీసుకుని రావాలి. నేను కేటీఆర్ ఫామ్ హౌస్ అక్రమ కట్టడం అని ఆధారాలతో అక్కడికి వెళ్లాను. కేటీఆర్‌కి దమ్ముంటే నా కుటుంబ సభ్యులు లేదా నావి అక్రమ కట్టడాలు ఉంటే ఆధారాలతో రావాలి. 111 జీవోపై సుప్రీంకోర్టు, ఎన్జీటీ మార్గదర్శకాలను పాటిస్తున్నాం. చెరువులు, కుంటలలో కొన్ని భవనాలు కట్టుకోవడానికి సుప్రీంకోర్టు మినహాయింపు ఇచ్చింది. సెక్రటేరియెట్, జీహెచ్ఎంసీ లాంటి భవనాలకు సుప్రీంకోర్టు అనుమతి ఉంది. రాయదుర్గంలో కూల్చివేత సరైనదే. ఆ భూమి ప్రభుత్వ భూమి' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ కొడంగల్‌కు వెళ్తానంటే స్వాగతిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ' కేటీఆర్ కొడంగల్‌కు వెళ్లి అక్కడ రైతులతో మాట్లాడాలి. కేటీఆర్‌ను వాళ్ల తండ్రి కేసీఆర్ నమ్మడు. కర్ణాటకలో వాల్మీకి స్కామ్‌తో మాకు సంబంధం లేదు. తెలంగాణ ఖాతాలు ఉన్నంత మాత్రాన మాకు సంబంధం ఉంటుందా?. వాల్మీకి స్కామ్‌లో బీఆర్ఎస్ నేతలకే లింకులు ఉండొచ్చు. డ్రగ్స్ కోసం కొంతమంది బీఆర్ఎస్ నేతలు బెంగుళూరు వెళ్లడం అందరికీ తెలిసిందేనని సీఎం అన్నారు. నేను రేవంత్ రెడ్డినని, తనకు, కేసీఆర్‌కు పోలిక ఏంటి సీఎం అన్నారు. ' నేను కొడంగల్, కోస్గి, కొండారెడ్డి పల్లికి మాత్రమే హెడ్‌ను కాదు. రాష్ట్రానికి హెడ్‌ను నేను రాష్ట్రానికి ముఖ్యమంత్రిని. కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడు. ఆయన బయటకు రావాలి ప్రజల కోసం పోరాటం చేయాలి. కేసీఆర్‌కు ప్రతిపక్ష నాయకుడు హోదాలో జీతాలు ఇస్తున్నాం. జీతం తీసుకుంటున్నందుకు ప్రజల్లో తిరగాలి. ప్రభుత్వ వ్యవస్థలను వాడుకుంటున్న ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ పనిచేయకపోతే ఎలా?' అని సీఎం పేర్కొన్నారు. రుణమాఫీపై ధర్నాలు చేసేది బీఆర్ఎస్ కార్యకర్తలేనని, బీఆర్ఎస్ ధర్నాల్లో రైతులు లేరని, వాళ్ల పార్టీ కార్యకర్తలే ఉన్నారని విమర్శించారు. 'హరీష్ రావు, కేటీఆర్ రాష్ట్రంలోని అన్ని గ్రామాలు తిరిగి రైతుల లిస్టు తయారు చేసి కలెక్టర్లకు ఇచ్చి పదేళ్లు చేసిన పాపాలను కడుక్కోవాలని సేచించారు. పార్టీలో చేరేవారు మా పాలన నచ్చి చేరుతున్నారు. మేము ఎవరిని భయపెట్టి పార్టీలో చేర్చుకోవడం లేదు. మాకు కావలసినంత బలం ఉంది. చెరువులపై హరీష్ రావుకు మంచి అవగాహన ఉంది. అందుకే ఆయన హయాంలో కమిషన్ కాకతీయ వచ్చింది. చెరువుల కబ్జాలపై నిజనిర్ధారణ కమిటీ వేద్దాం. హరీష్ రావును ముందు పెడదాం. ఎవరి కబ్జాలు ఏంటో అప్పుడు తేలుతుంది.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హరీష్ రావు దొంగ అని తనకు తెలుసునని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'రుణమాఫీపై హరీష్ రావు చేసిన సవాల్‌కు కట్టుబడి లేదు. రాజీనామా చేయకుండా హరీష్ రావు పారిపోయారు. ఓడిపోయిన దొంగ హరీష్ రావు. రుణమాఫీ అనేది నా కమిట్మెంట్ నేను చెప్పాను చేసి తీరాను. ఇచ్చిన హామీలపై మూడు పార్టీలు బహిరంగ చర్చలు జరుపుదాం. అన్ని పార్టీల మేనిఫెస్టోలపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి చర్చిద్దాం. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి. అప్పుడు కూడా పారిపోవద్దు. ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశాం. రుణమాఫీ కాలేదు అంటే కేటీఆర్, హరీష్ రావు గ్రామాలు తిరగాలి. రాష్ట్రంలో అన్ని గ్రామాలు తిరిగి రైతుల ఖాతాలను లిస్టు తయారు చేసి కలెక్టర్లకి ఇవ్వాలి.

# కోల్‌కతా హత్యాచార ఘటన విచారకరం

(మొదటి తరువాయి)

వ్యక్తం చేశారు. కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్యపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలిసారిగా స్పందించారు. తీవ్ర విచారం వ్యక్తం చేసిన రాష్ట్రపతి, ఈ ఘటన ఎంతో వేదనకు గురిచేసిందని, విషయం తెలిసి భయపడ్డానని ఓ వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. భారతీయ కూతుళ్లపై ఇలాంటి అకృత్యాలను ఏ నాగరిక సమాజం సహించదన్నారు. ఇప్పటికైనా ఈ దుర్మార్గాలను ఆపాలని ఆమె పిలుపునిచ్చారు. కొందరు వ్యక్తులు స్త్రీలను తక్కువగా, తక్కువ శక్తిమంతులుగా, తక్కువ సామర్థ్యం ఉన్నవారుగా, తక్కువ తెలివిగలవారుగా చూస్తారు. కూతుళ్లు, అక్కాచె÷-లలెళ్లపై ఇలాంటి అఘాయిత్యాలను ఏ నాగరిక సమాజం అనుమతించదు. ఇలాంటి అభిప్రాయాలు ఉన్నవారు స్త్రీలను ఒక వస్తువుగా చూస్తారు. భయం నుండి విముక్తి పొందేందుకు వచ్చే అడ్డంకులను తొలగించడం మన ఆడపిల్లల కర్తవ్యం అని రాష్ట్రపతి తెలిపారు. నిర్భయ తర్వాత గత 12 ఏళ్లలో జరిగిన లెక్కలేనన్ని అత్యాచారాలను సమాజం మరచిపోయిందని, ఈ సామూహిక స్మృతి సరికాదని ఆమె అన్నారు. చరిత్రను ఎదుర్కోవడానికి భయపడే సమాజాలు సామూహిక విస్మృతిని ఆశ్రయిస్తాయి. భారతదేశం చరిత్రను ఎదుర్కోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు రాష్ట్రపతి. సమాజం కొన్ని కఠినమైన ప్రశ్నలు వేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కూతుళ్లు, అక్కాచె÷-లలెళ్లపై ఇలాంటి అఘాయిత్యాల నుంచి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో నైట్ డ్యూటీ చేస్తున్న జూనియర్ డాక్టర్‌పై ఆగస్టు 9న అత్యాచారం జరిగింది. ఆ తర్వాత జూనియర్ డాక్టర్ దారుణ హత్యకు గురయ్యారు. వైద్యురాలి ముఖం, శరీరంపై గాయాలు కనిపించాయి. ఈ కేసులో నిందితుడు సంజయ్ రాయ్‌ని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే పోలీసుల అలసత్వం కారణంగా కలకత్తా హైకోర్టు ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించింది. ఈ ఘటనకు నిరసనగా దేశవ్యాప్తంగా వైద్యులు సమ్మెకు పిలుపు నిచ్చారు. వైద్యుల భద్రతకు సంబంధించి చట్టం చేయాలనే డిమాండ్ చేస్తున్నారు. కోల్‌కతా కేసుకు వ్యతిరేకంగా బెంగాల్‌తోపాటు దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయి.

# మేనిఫెస్టో హామీలకు కాంగ్రెస్ మంగళం

(మొదటి తరువాయి)

కేంద్రాలు, జిల్లాల్లో తక్షణం ఏర్పాటు చేయాలన్నారు. రైతులు నష్టపోకుండా చూడాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్ రావు పేర్కొన్నారు. ఆహార పంటల బదులు పప్పుధాన్యాల సాగుతో మెరుగైన లాభాలు సాధించ వచ్చన్న రైతుల ఆశలు అడియాశలు చేసేలా మీ ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయమని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది క్వింటా పెసరకు మద్దతు ధర రూ. 8,682 ప్రకటించినప్పటికీ ఆ ధరకు ఎవరూ కొనుగోలు చేయని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో వ్యవసాయ మార్కెట్లు, గ్రామీణ ప్రాంతాల వ్యాపారులకు పంటను క్వింటా రూ.6,000 నుంచి రూ.6,500 మధ్యనే రైతులు విక్రయిన్నారని హరీష్ రావు పేర్కొన్నారు. ప్రైవేటు వ్యాపారులు ఆడిందే ఆటగా మారటంతో రైతులు క్వింటాకు రూ.2,500 పైగా నష్టపోతున్నారన్నారు. ఈ సంవత్సరం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో మీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీష్ రావు తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం ప్రదర్శించడం పెసర పంట రైతులకు శాపంగా మారిందన్నారు. కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు విక్రయించే పరిస్థితి లేదని ఖమ్మం, మహబూబాబాద్, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, నారాయణ పేట, సూర్యపేట తదితర జిల్లాల రైతులు తీవ్ర ఆవేదన, ఆందోళన చెందుతున్నారని హరీష్ రావు పేర్కొన్నారు. ఇప్పటికే రుణమాఫీ, రైతు బంధును అటకెక్కించిన మీ ప్రభుత్వం మద్దతు ధరకు అదనంగా రూ. 500 బోనస్ చెల్లిస్తామన్న మాటను బోగస్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం

(మొదటి తరువాయి)

అధికారులు పలుమార్లు చర్చించి సచివాలయంలో పోర్టికోకు ఎదురుగా విగ్రహం ఏర్పాటుకు నిర్ణయించారు. మెయిన్ గేట్ నుంచి భవనం లోపలకు వెళ్ళే క్రమంలో అందరికీ కనిపించేలా దాన్ని రూపొందిస్తున్నారు. అక్కడే ఇవాళ భూమి పూజ జరిగింది. దీన్ని శరవేగంగా డిసెంబర్ 9 నాటికి పూర్తి చేయాలి ప్రభుత్వం సంకల్పించింది. 2009లో డిసెంబర్ 9న అప్పటి కేంద్ర హోమంత్రి చిదంబరం తెలంగాణ ఇస్తున్నట్టు ప్రకటించారు. అందుకే ఆ తేదీన విగ్రహావిష్కరణ చేయాలని నిర్ణయించారు. జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ ఆర్టిస్టులు, తెలంగాణకు చెందిన కళాకారులు రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాలను పరిశీలించిన తర్వాత ఫైనల్ విగ్రహాన్ని ఖరారు చేయనున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే ఉంటుందంటున్నారు. విగ్రహం తెలంగాణ సంస్కృతి చాటి చెప్పేలా ఉంటుందని చెబుతున్నారు. తెలంగాణ ప్రజల దయాగుణం, త్యాగనిరత, మహిళల రూపం అన్నీ కలిసేలా రూపొందించనున్నారు. దసరా వరకు మంచిరోజులు లేవని వేదపండితులు చెప్పడంతోనే ఇప్పుడు హడావుడిగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంకల్పం, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఉండదని తెలంగాణ ఉద్యమకారులు నిరూపించారన్నారు. సోనియమ్మ మాట ఇస్తే అది శిలాశాసనమని తెలంగామ రాష్ట్ర ఏర్పాటు నిరూపిచిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారని గుర్తు చేశారు. పదేళ్లు పరిపాలన చేసిన వారు తెలంగాణ తల్లిని తెరమరుగు చేశారని విమర్శించారు. నేనే తెలంగాణ.. తెలంగాణనే నేను అనే విధంగా గత పాలకులు వ్యవహరించారని ధ్వజమెత్తారు. ప్రజాప్రభుత్వం అలాంటి విధానాలకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. సచివాలయం తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు గుండెకాయలాంటిదని అందుకే అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. గత పాలకులు పదేళ్లు సచివాలయంలోకి ప్రజలకు ప్రవేశం కల్పించలేదని తెలిపారు.

## వాహనాల నిలుపుదలతో వినియోగదారులకు ఇబ్బందులు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబీ) ముందు వాహనాలు నిలుపుటకు స్థలం లేకపోవడంతో రోడ్డుపైనే వాహనాలు నిలుపుతున్న బ్యాంకుకు వచ్చే వినియోగదారులు. బ్యాంకులోనికి వెళ్ళడానికి కూడా ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు.రాయిగిరి-మోత్కుర్ మెయిన్ రోడ్డు నుండి ఆత్మకూరు గ్రామంలోకి వెళ్ళటానికి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుకు వచ్చే వినియోగదారుల కోసం వాహనాలు నిలుపుటకు పార్కింగ్ ఏర్పాటు చేసినట్లైతే ఈ రోడ్డు నుంచి ప్రయాణించే వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా ఉంటుంది. వినియోగదారులకు బ్యాంకులోనికి వినియోగదారులు వెళ్ళడానికి సుగమం అవుతుంది. బ్యాంకు అధికారులు బ్యాంకుకు వచ్చే వినియోగదారుల వావహనాలు పెట్టుకొవటానికి షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతున్న వినియోగదారులు.

## నూతన వధువరులను ఆశీర్వధించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని పిఎసిఎస్ చైర్మన్ నర్సింహులు అన్న కూతురు మౌనిక-శ్రీకాంత్ గౌడ్ ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి మరియు ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ మరియు మున్సిపల్ చైర్మన్ శంకరయ్య

## వివిధ వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న బూడిద బిక్షమయ్యగౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ బుధవారం రోజు వివిధ వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. వీరితోపాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి ,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే అకస్మిక తనిఖీలు





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ప్రజల ఫిర్యాదుల మేరకు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. హాస్పిటల్ లో ప్రతీ వార్డ్ సందర్శించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు, హాస్పిటల్ లోని సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు .. అనంతరం డాక్టర్స్ మరియు సిబ్బంది రిజిస్టర్స్ చెక్ చేసి డైట్ సంబంధించిన మెనూ నీ పరిశీలించడం జరిగింది.. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రిలో మరియు పరిసరాలలో క్రమం తప్పకుండా సానిటైజేషన్ చేస్తూ శుభ్రంగా ఉంచాలని సానిటైజేషన్ పై ఇకపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.. అలాగే డాక్టర్స్ క్రమం తప్పకుండా రావాలి వారి డ్యూటీ సమయంలో అందుబాటులో లేనిచో వారిపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.. అలాగే పేషెంట్స్ కి మంచి పోషక ఆహారాలు అందించాలని అన్నారు.. ఇకపై ఏరియా ఆసుపత్రి పై ప్రజల్లోంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సహించబోమని అన్నారు.. అనంతరం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు మానేయాలని అన్నారు.. మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ హాస్పిటల్స్ కి ధీటుగా తీర్చిదిద్దేందుకు కావాల్సిన చర్యలు మేము తీసుకుంటున్నాం.. ఏదైనా ఫిర్యాదులు ఉంటే నేరుగా మాకు తెలియజేయండి వారి పై వెంటనే చర్యలు తీసుకుంటాము అని అన్నారు.. అలాగే కొత్తగా నిర్మాణం చేస్తున్న హాస్పిటల్ బిల్డింగ్ నీ కూడా త్వరగా పూర్తయ్యేలా కావాల్సిన నిధులను విడుదల చేయాలని కలెక్టర్ ని కోరడం జరిగింది . అలాగే రైస్ మిల్లర్స్, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ లాంటి పలు స్వచ్ఛంధ సంస్థల ద్వారా హాస్పిటల్ లో కావాల్సిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రణాలికను సిద్ధం చేసాము అని అన్నారు. నా ఈ పదవి కాలం పూర్తయ్యే సరికి మిర్యాలగూడలో ప్రతీ పేద మధ్యతరగతి వారికి మెరుగైన వైద్యం అందించేలా ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చి దిద్దుతాం అని అన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆత్మకూర్(ఎం) మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు , జిల్లా కార్యదర్శి దొడ్డి స్వామి , కొణతం శ్రీనివాస్ మాట్లాడుతూ సిపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ విధానాన్ని పునర్ధరించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డిఎలను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి నివేదికను తెప్పించుకుని, వెంటనే ఫిట్ మెంట్ ప్రకటించాలని, జూలై 2023 నుండి పి ఆర్ సి ని అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను విద్యా వాలంటీర్లచే భర్తీ చేయాలని, 10000 పిఎస్హెచ్ఎం పోస్టులను బీఈడి, డిఈడి ఎస్జీటిలచే భర్తీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిరియాల దామోదర్ , జిల్లా సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కట్టా రమేష్ , మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దర్శనం వెంకన్న, జూకంటి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 18వ విహెచ్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ



**తరంగాలు/ మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వికలాంగుల కన్వీనర్ పోల గాని వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. పట్టణ అధ్యక్షుడు సైదులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.వేదికపై ప్రసంగించిన వెంకటేష్ గౌడ్ , కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన నిర్ణయాలను ప్రశంసించారు. వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, గీత కార్మికులకు 6000 రూపాయల పెన్షన్ మంజూరు చేయాలని, వికలాంగులకు రాజకీయంగా 10 శాతం రిజర్వేషన్, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో 10 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఉచిత బస్సు ప్రయాణం మరియు వికలాంగుల కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లిలివికలాంగుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మేకల నాగరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వికలాంగుల చైతన్య రెడ్డి, పట్టణం ఇన్చార్జి పాల్వాయి సుధాకర్, నియోజకవర్గ ఇన్చార్జి తాళ్లపల్లి సురేష్, ఎంఐఎం జిల్లా అధ్యక్షులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రీ రామన్న కళ్యాణ కిట్టు పంపిణీ



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ మండల కేంద్రంలోని రావులపెంట గ్రామానికి చెందిన పిట్టల సైదులు- సోమమ్మ దంపతుల కుమార్తె మేఘన వివాహానికి శ్రీరామన్న కళ్యాణ కానుకను ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.గ్రామంలోని వివాహం చేసుకుంటున్న ప్రతి యువతకి శ్రీరామన్న కళ్యాణ కానుకను అందజేస్తున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజలకు నా వంతుగా సేవ చేయాలనే తపనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సందనబోయిన చంద్రయ్య,మాజీ ఉపసర్పంచ్ తరి సైదులు,చెరువు సంఘం సర్పంచ్ పసుల రమేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తరికొప్పుల వెంకటేశ్వర్లు, బరిగల బిక్షం,చీమల వెంకన్న,వంగాల సంజీవ చారి, చీమల లక్ష్మయ్య, గంద్ర రాము, మధ్యబోయిన నారాయణ,కత్తుల సైదులు , పొడిశెట్టి సైదులు,రావుల నాగయ్య, రావుల ఎల్లయ్య,పొడిశెట్టి లింగస్వామి, ఉత్తెర్ల సైదులు, పజ్జూరి రవి, పిల్లి సైదులు, పురాణపు నాగులు,శీలం జగన్, జిన్న గౌతమ్ రెడ్డి జిన్న శివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పుట్టిందని బాధపడకండి

# ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి

**-కలెక్టర్ నారాయణరెడ్డి**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ రానున్న రోజులలో ఆడపిల్లలకే ప్రాధాన్యత ఉంటుందని నల్గొండ జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. సుమారు. 3 -15 గంటల నిమిషాల పాటు ఏరియా ఆసుపత్రిలోని అన్ని వార్డులు, ఆపరేషన్ థియేటర్ వైద్య పరీక్షల గది, ప్రత్యేకంగా పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన ప్రతి ఒక్కరి పట్ల మర్యాదగా వ్యవహరించాలని, కోరారు. ఆస్పత్రి తనిఖీ చేస్తున్న సమయంలో కాన్పుల థియేటర్ సమీపంలో నవజాత శిశువు (ఆడ శిశువు) జన్మించిందని మహిళా రోధిస్తున్న దృశ్యం కలెక్టర్ కంటపడింది. వెంటనే ఆమె వద్దకు వెళ్లి ఆమె బాధ పడుతున్న విషయాన్ని తెలుసుకోగా సార్ తమ



కూతురికి మొదటి సంతానం కూతురు కాగా రెండో కాన్పులో సైతం ఒక గంట ముందు ఆడ శిశువు పుట్టిందని బాధతో కంటతడి పెట్టి ఈ విషయం కలెక్టర్ కు తెలియజేసింది. నవజాత శిశువును చేతుల్లో తీసు కొన్న కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్ల జన్మించిందని బాధ పడకండి. ఆడపిల్లలే ఇంటికి మహాలక్ష్మి అన్నారు. నాకు ఇద్దరు అమ్మాయిలు అని ... అమ్మాయిలకు మంచి చదువు చదివించండి పెళ్లి వయస్సు నాటికి అమ్మాయిలకు (డిమాండ్) ప్రాధాన్యత ఉంటుంది అని నచ్చజెప్పి వారిని ఓదార్చారు. అప్పటివరకు కంటతడి పెట్టిన ఆమె నవ్వుతూ కలెక్టర్ చేతుల్లో ఉన్న నవజాత శిశువుని సంతోషంగా తమ చేతుల్లోకి తీసుకోవడం జరిగింది. నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన మమతకు రెండో కానుపులో ఆడ శిశువుకు జన్మనిచ్చింది. కలెక్టర్ వెంట మిర్యాలగూడ ఆర్డీవో జి శ్రీనివాసరావు, ఆర్ఎంఓ ప్రజ్ఞా రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# ఘనంగామదర్ తెరిస్సా జయంతి వేడుకలు

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మదర్ సర్వీస్ సొసైటీ విజయవాడ ఆధ్వర్యంలో మదర్ తెరిస్సా జయంతి సందర్భంగా ఘనమైన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మిర్యాలగూడకు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త డాక్టర్ మూసా అలీ ఖాన్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో మదర్ తెరిస్సా జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించబడ్డాయిమల్లాది ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మదర్ సర్వీస్ సొసైటీ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంలో, మనం ఫౌండేషన్ అధినేత K.చక్రవర్తి డాక్టర్ మూసా అలీఖాన్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులతో పాటు, వివిధ సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యమవుతున్న సొసైటీ నిర్వాహకులను సత్కరించి, అభినందన జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మూసా అలీఖాన్ మాట్లాడుతూ, "విజయవాడలో జరిగిన ఈ ఘనమైన సేవా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఏ






సేవా కార్యక్రమం జరిగినా, ముందుండి పాల్గొంటాను" అని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆహ్వానించిన నిర్వాహకులకు, సేవా కార్యక్రమాల పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం, కళా సంస్థలకు, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, సినిమా జర్నలిస్టులకు, సినీ కళాకారులకు, గాయనీ గాయకులు, సంగీత దర్శకులకు, యూట్యూబ్ ఛానెల్స్ వారికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టి జె యు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున మోటకొండూర్ మండలానికి చెందిన సాక్షి విలేకరి లోడే చంద్రశేఖర్ సోదరుడు లోడే మధు- భవ్య శ్రీ వివాహ మహోత్సవములో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.వారితో పాటు టీజేయు మహిళ ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్, జర్నలిస్టులు లోడె చంద్రశేఖర్ మరియు చామల మల్లారెడ్డి తదితరులు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బొట్ల పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్ట్ మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలి

**-ఎంపీడీఓ ఎం.శంకర్ నాయక్**



**తరంగాలు/పర్వతగిరి:**
బుధవారం రోజు ఎంపీడీఓ ఎం. శంకర్ నాయక్ మరియు ఎంపీవో పి.శ్రీనివాస్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఎం.శంకర్ నాయక్ మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ హౌస్ వారిగా, వార్డు వారిగా త్వరగా మ్యాపింగ్ పూర్తి చేయాలని, అన్ని గ్రామాల్లో ప్రతి రోజూ పారిశుధ్య పనులు చేపట్టాలని, డ్రైనేజీ కాలువలు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.అలాగే గ్రామాల్లో మిగిలిన ప్లాంటేషన్స్ అన్ని కూడా త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఎంపీవో పి.శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఎం.శంకర్ నాయక్, ఎంపీఓ పి.శ్రీనివాస్,ఏ పి ఓ సుశీల్ కుమార్,ఈసీ రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టపన భూమి పూజలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ రాష్ట్ర సచివాలయంలో ప్రధాన ద్వారం ముందు తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టపనకు బుధవారం రోజు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు,ఇతర మంత్రులులతో కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బుధవారం రోజు పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన బిట్కూరి లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పిస్తూ వారి వంతు సహాయంగా రూపాయలు 5000 కుటుంబానికి అందజేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. వారితోపాటు గ్రామస్తులు మృతురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 39వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలు

**-మా శెట్టి శ్రీనివాస్**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మరణానంతరం జీవించే అవకాశం అవయవదానంతోనే కలుగుతుందని, ప్రతిఒక్కరూ అవగాహన కలిగి అవయవదానానికి ముందుకు రావాలని డైమాండ్ ఐ బ్యాంకు నిర్వాహకులు మాశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 39వ జాతీయ నేత్రదానం పక్షోత్సవములు సందర్భంగా డైమండ్ ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో అవయవ దానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డైమండ్ శ్రీనివాస్ మాట్లాడుతూ..యువత సామాజిక దృక్పథం కలిగి ఉండాలని,అవయవదానంపై సమాజాన్ని చైతన్య పరిచే విధంగా కృషి చేయాలని అన్నారు. నేత్రదానంతో ఇద్దరికి చూపు వస్తుందని, అవయవ దానం ద్వారా ఎనిమిది మందికి కొత్త జీవితాలను






ప్రసాదించవచ్చని అన్నారు. ఇటీవల కాలంలో అవయవదానంతోపాటు కణజాలం కూడా అవసరమైన వారికి దానం చేసి ఆదుకుంటున్నారని గుర్తు చేశారు. అవయవాలను దహనం చేయకుండా దానం చేయాలి అని నినాదంతో మిర్యాలగూడలో ఐ బ్యాంకు ను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో నేత్రదానం,అవయవదానం చేయాలనుకున్న వారు డైమండ్ ఐ బ్యాంక్ ను సంరదించాలని సూచించారు. లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320ఈ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ 662వ రోజున అల్పాహార వితరణ దాతలుగా ముత్యాల రమేష్ జన్మదినం, శ్రీ శ్రీ శ్రీ జగద్గురు చెరుకూరి వీర శివరామ బ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన సందర్భముగా ఏరియా ఆసుపత్రిలోని రోగులకు మరియు వారి తరపు బంధువులకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మారం శ్రీనివాస్ తెలిపారు ఇట్టి అల్పాహార వితరణ కార్యక్రమదాతలుగా విచ్చేయుచున్న వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## బ్యాంకు అధికారులు, సంఘం డైరీ యాజమాన్యం కుమ్మక్కై మాకు అన్యాయం చేశారు.

**-పాడి రైతులు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో ఉన్న సంగం డైరీ వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. బుధవారం సంఘం డైరీ ప్రారంభోత్సవాన్ని అడ్డుకున్నారు. తమ డబ్బులు చెల్లించి ప్రారంభోత్సవం చేసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఆ డైరీ వీటి డైరీ పేరుతో నడిచింది. అది దివాలా తీయడంతో బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పు సైతం ఎగ్గొట్టింది. దాంతో బ్యాంకులు వేలంపాట నిర్వహించి వీటి డెయిరీ విక్రయించారు. వేలంపాటలో సంఘం డైరీ వారు కొనుగోలు చేశారు. బుధవారం ప్రారంభోత్సవ వేడుక నిర్వహించింది. ఈ విషయం తెలుసుకున్న రైతులు డైరీ వద్దకు భారీగా చేరారు.బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కానీ సంఘం డైరీ యాజమాన్యం నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో ఆందోళనకు దిగారు. పాత కంపెనీ వీటి డైరీ కి తాము పాలు పోశామని రైతులకు డబ్బులు చెల్లించకుండా కొత్త యాజమాన్యం ఎలా ప్రారంభోత్సవం చేస్తారంటూ డిమాండ్ చేశారు. డైరీ లోపలికి వెళ్లేందుకు రైతులు ప్రయత్నించారు. డైరీ వద్ద రైతులు ఆందోళన చేస్తుండగా పోలీసులు రంగ ప్రవేశం చేశారు. రైతుల ఆందోళనలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దాంతో ఉద్రిక్త పరిస్థితిలో నెలకొన్నాయి. బ్యాంక్ అధికారులు సంఘం డైరీ యాజమాన్యం కుమ్మక్కై మాకు అన్యాయం చేస్తున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా సత్తుపల్లి :**
సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే మట్ట నాగమణి సత్తుపల్లి మండలానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ 106, 31,94,000 రూపాయలు విలువు గల చెక్కులు ను గ్రామాల వారీగా, పట్టణం లోని లబ్ధిదారులకు చెక్కులు అందించారు.మండలం లోని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు 91 మంది లబ్ధిదారులు కు 92,10,556 రూపాయలు విలువ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి



మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, కంటే నాగలక్ష్మి, పద్మా జ్యోతి,గ్రాండ్ మౌలాలి, నాగుల్ మీరా, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళా యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

# వన్ టౌన్ సీఐగా కరుణాకర్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ వన్ టౌన్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కోట కరుణాకర్ బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ మహిళా పోలీస్ స్టేషన్ నుండి ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సిఐ కోట కరుణాకర్ మాట్లాడుతూ.. శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాలన్నారు. సిఐ కరుణాకర్ ను పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భువనగిరిలో జరుగు చైతన్య యాత్రను జయప్రదం చేయండి

**-సంగిశెట్టి క్రిస్టఫర్**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో త్యాగాలు చేసిన ఉద్యమకారులను గుర్తించాలని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటి ఆదివారం భువనగిరిలో తెలంగాణ ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో జరుగు చైతన్య యాత్రను జయప్రదం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చైతన్య యాత్రకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా వస్తున్నందున ప్రతి ఉద్యమకారుడు తమవంతు బాధ్యతగా పాల్గొనాలని ఆయన అన్నారు.ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చి మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు.



**తరంగాలు /కన్నాయిగూడెం**
రోజున బయోస్టడ్ ఇండియా లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ప్రగతి స్కాలర్ షిప్ ప్రోగ్రాం ముప్పనపల్లి స్కూల్ లో పేద రైతు పిల్లలకు 15 మందికి 10 వ తరగతి పిల్లలకు ఒక్కొక్కరికి 2500రూపాయల చొప్పున మొత్తం 37500రూపాయలు స్కాలర్ షిప్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బయోస్టడ్ కంపెనీ టేరిటర్ మేనేజర్ లక్ష్మణ్ గారు హారిక ఫర్టిలైజర్ అబ్బు సతీష్ సాయి శ్రీనివాస ఫర్టిలైజర్ చిట్టెం శ్రీనివాస్ మరియు రైతులు చిదరి సుమన్ తాటి రాజబాబు గంగరాజు హరీష్ ముప్పనపల్లి స్కూల్ టీచర్స్ HM శ్రీనివాస్ KGVB HM అశ్విని మరియు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**-గణేష్ మండపాల నిర్వహకులు పోలీసు అనుమతి తప్పని సరి.**
**-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



**మహబూబాబాద్ తరంగాలు న్యూస్**
గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని మహబూబాబాద్ జిల్లా పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ తరపున గణేష్ నవరాత్రి మండపాల నిర్వహకులకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు. గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తప్పని తీసుకోవాల్సి వుంటుందని. ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం. నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్ లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారులతనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.

# అశుభ్రంగా ఖమ్మం గాంధీ చౌక్ అన్నపూర్ణ క్యాంటీన్






**-పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం గాంధీచౌక్ :**
ప్రతినిత్యం వందలాదిమంది పేదలు 5 రూపాయలకే భోజనం చేస్తున్న అన్నపూర్ణ క్యాంటీన్ ఇప్పుడు అశుభ్రతకు గురవుతుంది. ఖమ్మం గాంధీచౌక్ లో ఉన్న అన్నపూర్ణ క్యాంటీన్ నిర్వాహకులు క్యాంటీన్ చుట్టుపక్కల శుభ్రత లేకుండా నడుపుతున్న వైనం వెలుగులోకి వచ్చింది. అసలే సీజనల్ వ్యాధులు ప్రబలిపోతున్న ఈ తరుణంలో క్యాంటీన్ చుట్టుప్రక్కల అశుభ్రంగా ఉండటం అనేది అనేకమైన అనారోగ్యాలకు కారణంగా మారుతుంది.ఇదేమి పట్టించుకోకుండా ఇష్టానుసారంగా క్యాంటీన్ నడపడం అనేది సరైన పద్ధతి కాకపోయినా అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. ఇకనైనా మునిసిపల్ అధికారులు చొరవ తీసుకొని నిర్వాహకుల మీద చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## అంబేడ్కర్ యూ నీవర్సిటీలో

# అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్య

**-డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
డా.బీఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ(యూజీ) బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో, పీజీ ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, బీఎల్ఎస్ఐఎస్సీ, ఎంఎల్ఎస్సీ తదితర డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 31వ తేదీలోగా ఆసక్తిగల అభ్యర్థులు ప్రవేశాలు పొందాలని హైదరాబాద్ లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి దృశ్య శ్రవణ మాధ్యమం పరిశోధన, అభివృద్ధి కేంద్ర డైరెక్టర్,డీన్ సామాజిక శాస్త్రం ఆచార్య శ్రీనివాస్ వడ్డాణం,అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ,ఎస్అర్ అండ్ బిజిఎన్ అర్. కళాశాల, ఖమ్మం రీజినల్ కోఆర్డినేటర్ డా, వీరన్న,అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి రసాయన శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ దొడ్డపునేని కోటేశ్వరరావు లు తెలిపారు.బుధవారం స్థానిక ఎస్.ఆర్.అండ్ బిజిఎన్ఆర్ కళాశాలలోని అంబేద్కర్ యూనివర్సిటీ ఖమ్మం ప్రాంతీయ అధ్యయన కేంద్రాన్ని డైరెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రీజినల్ కోఆర్డినేటర్ డా. వీరన్నతో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఓపెన్ యూనివర్సిటీ డీన్ సామాజిక శాస్త్రం ఆచార్య వడ్డాణం శ్రీనివాసరావు మాట్లాడుతూ,రెగ్యులర్ డిగ్రీ, పీజీ,డిప్లొమా కోర్సులు చేయలేని విద్యార్థులకు, గృహిణులకు,ఉద్యోగస్తులకు, వ్యాపారులకు,జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలనుకొనే వారందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 44 సంవత్సరాలుగా అందుబాటులో వుంటు నాణ్యమైన విద్య ను అందిస్తున్నదని తెలిపారు. యూనివర్సిటీ నాక్-ఎ గ్రేడ్ ని సాధించిందని అన్నారు. డిగ్రీ కోర్సులు సెమిస్టర్ సిస్టంలోను, పీజీ కోర్సులు ఇయర్వైజ్ స్కీంలో నిర్వహిస్తున్నామన్నారు. కాంటాక్ట్ తరగతులతో పాటు స్టడీ మెటీరియల్ ని అందజేస్తున్నట్లు తెలిపారు. వివిధ వృత్తులో పనిచేస్తూ ఓపెన్ వర్సిటీలో డిగ్రీ, పీజీ కోర్సులను పూర్తిచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని స్టడీ సెంటర్లలో ప్రవేశాలు పొందేందుకుగాను విద్యార్హతలు,ఫీజులు,కోర్సుల వివరాలను ఈ సందర్భంగా వెల్లడించారు. www.braouonline.in www.braou.ac.in లో వివరాలు పొందవచ్చని అన్నారు.ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు ఈనెల 31వ తేదీలోపు ట్యూషన్ ఫీజు చెల్లించాలని యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ దొడ్డపునేని కోటేశ్వరరావు తెలిపారు. పూర్తి సమాచారం,సందేహాల నివృత్తి కోసం సమీపంలోని అధ్యయన కేంద్రాల్లో సంప్రదించాలని అన్నారు. డిగ్రీ, పీజీ పూర్వవిద్యార్థులు రెండో, మూడో సంవత్సరంలో సకాలంలో ఫీజులు చెల్లించలేకపోయిన వారు 2015-16 నుంచి 2023-24 వరకు అడ్మిషన్లు పొంది ఉంటే వారు కూడా ఫీజులు చెల్లించేందుకు ఈనెల 31 వరకు గడువు ఉందని తెలిపారు.ఈ సమావేశంలో అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అధికారులు ప్రతి బుధవారం విద్యార్థులతో కలిసి భోజనం చేయాలి

**-అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
జిల్లాలో చేపడుతున్న ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాల భోజనం కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొని, విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేయాలని, పాఠశాలలో వసతులు,భోజన నాణ్యతను తనిఖీ చేసి,నివేదికను సమర్పించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన చేసి,మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు.విద్యార్థులతో కలిసి అదనపు కలెక్టర్ భోజనం చేశారు.విద్యార్థులతో వసతులు,మెనూ ప్రకారం భోజనం పెడుతుంది అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, యూనిఫామ్, పాఠ్య,నోట్ పుస్తకాలు అందిస్తున్నట్లు,ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నట్లు అన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, తల్లిదండ్రులు ప్రయివేటు పాఠశాలలకు పిల్లలను పంపి,ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే పిల్లల తల్లిదండ్రులు మధ్యాహ్న భోజనం పథకంలో నాణ్యమైన భోజనం పిల్లలకు అందిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా అధికారులు తప్పకుండా ప్రతి బుధవారం పిల్లలతో కలిసి భోజనం చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**తరంగాలు న్యూస్ -మహబూబాబాద్**

ఇందిరా మహిళా శక్తి పథకాన్ని వినియోగించుకొని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డి.ఆర్.డి.ఎ, సెర్ఫ్ అధికారులతో మహిళా శక్తి కార్యక్రమం అమలుపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ఇందిరా మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేయాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొందన్నారు.మహిళలు వ్యాపారం ప్రారంభించే ముందు తమ వద్ద ఉత్పత్తి అయ్యే వస్తువుల మార్కెటింగ్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యాపార రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. డిమాండ్ ప్రతిపాదికన ఏర్పాటు చేస్తే ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో వివిధ మండలాలలో ఏర్పాటు చేసే మహిళా క్యాంటీన్ లను ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. ప్రజా రవాణా ఉన్నటువంటి స్థలాలలో, రద్దీ గల స్థలాలలో మహిళా క్యాంటీన్ ఏర్పాట్లు చేసేందుకు చొరవ తీసుకొంటే బాగుంటుందని, అదే విధంగా ఏర్పాట్లు పూర్తి చేసిన మహిళా క్యాంటీన్ లను ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పౌల్ట్రీ ఫారాలు, పాడి పశువుల యూనిట్లు, కోళ్ల ఫారాలు, మిల్క్ పార్లర్లు, చేపల విక్రయ కేంద్రాలు,మైక్రో ఎంటర్ప్రైజెస్, స్టిచ్చింగ్ సెంటర్, మీసేవ, ఈవెంట్ మేనేజ్మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, కష్టం హైరింగ్ సెంటర్ వంటి 13 యూనిట్లను స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకొనుటకు ఈ సెక్టార్లలో జీవనోపాధి కల్పించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు డి.ఆర్.డి.ఏ జయశ్రీ, డి.పి.ఎం లు నళిని,శ్రీనివాస్, రాజు మెప్మా అధికారి విజయ, ఈ.డి.యం ప్రశాంత్ పాల్గొన్నారు.

## పలు గోదాములను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల

**-యండి కొర్రా లక్ష్మీ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం కరీంనగర్, కామారెడ్డి, సిద్దిపేట లోని పలు గోదాములను రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,యండి కోర్రా లక్ష్మి సందర్శించారు.గోదాముల్లో ఉన్న నిల్వలను పరిశీలించారు.గోదాముల సామర్థ్యం తో పాటు ఎంతమంది హమాలీలు ఉన్నారు లాంటి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.గోదాముల సందర్శనకు వచ్చిన నాగేశ్వరరావుకి హమాలీలు వారి సమస్యలను రాయల దృష్టికి తీసుకువచ్చారు.త్రాగునీటి సౌకర్యం కల్పించాలని హమాలీలు కోరగా త్వరలోనే ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చారు.తొలిసారిగా గోడౌన్ కి వచ్చిన చైర్మన్ కి గోదాము ఇంచార్జి తో పాటు సిబ్బంది శాలువా తో ఘనంగా సన్మానించారు.అనంతరం నాగేశ్వరరావు గోదాము ఆవరణలో మొక్కలు నాటారు.ఈకార్యక్రమంలో జనరల్ మేనేజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## భూపోరాట యోధుడు శ్రీశైలం ఆశయాలను కొనసాగించాలి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

కొనిజర్ల మండలం రామ నర్సయ్య నగర్ గ్రామంలో మంగళవారం రాత్రి పొట్లపల్లి శ్రీశైలం మూడవ వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ఆంగోత్ భాష అధ్యక్షతన జరిగిన సభలోలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్,జిల్లా సెక్రటేరియట్ సభ్యులు బజ్జురి వెంకటరామిరెడ్డి,కోల లక్ష్మీనారాయణ,పౌరా హక్కుల సంఘంసంఘం జిల్లా నాయకులు విప్లవ కుమార్ ఖాసిం పాల్గొన్నారు.సభలో మాట్లాడుతూ శ్రీశైలం భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం హోర్నేషులు ప్రజల కోసం పనిచేశారని దున్నేవారికి భూమి దక్కాలని ప్రతి మనిషికి ఇంటి స్థలం .ఇల్లు. కావాలని రామ నర్సయ్య నగర్. ఎల్లన్న నగర్. జంపాల్ నగర్. విక్రమ్ నగర్ అనేక గ్రామాలు నిర్మాణం చేసి ప్రతి కుటుంబానికి పోడు భూములు పంచారని. ఇంటి స్థలాలు పంచి గ్రామాల నిర్మాణాలు చేశారని దోపిడి పీడన లేని వ్యవస్థ కోసం పోరాడాలని. ఆనాడు అనేక గ్రామాల నుంచి పేదలను సమీకరించి పోరాడారని శ్రీశైలం ఒక్క రామ నర్సయ్య నగర్ నిర్మాత మాత్రమే కాదని ఈ దేశ మార్పు కోసం అనేక సందర్భాలలో కేసులు.జైలు జీవితాలు గడిపారని ప్రజల కోసం తన కుటుంబం కంటే ప్రజలే కుటుంబంగా పోరాడారని ఆశయాలని, లక్ష్యాల్ని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు. పరకాల లక్ష్మక్క. జిల్లా కార్యదర్శి జానకి అక్క జిల్లా మహిళా సంఘం నాయకులు ఆంగోతు శాంతక్క.మహిళా హక్కుల కోసం పోరాడాలని హైదరాబాదులో 31. ఒకటి. రెండు .2024న తారీకుల్లో జరిగే మహిళా సంఘం ఏడవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు మహిళల పైన జరుగుతున్న హత్యలు హత్యాచారాలు ను తీవ్రంగా ఖండించారు. ఈ సభలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఐ ఎంకన్న. పార్టీ జిల్లా నాయకులు శీలం సుదర్శన్.అరుణోదయ జిల్లా అధ్యక్షుడు భానోత్ కిషన్. ఆరేంపుల నాగేశ్వరావువైరా సబ్ డివిజన్ నాయకులు గ్రామ నాయకులు పఠాన్ ఖాసింఖాన్. గుగులోతు దసురు. టి సీతయ్య.గడ్డం మహేష్,భూక్య శంకర్,బంటు లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొలనుపాకకు రానున్న గవర్నర్

**-ఏర్పాట్లు పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గురువారం ఆలేరు మండలం కొలను పాక సోమేశ్వర ఆలయం, జైన మందిరాన్ని సందర్శించనున్నారు. ఈ మేరకు ఆలేరు నుండి కొలనుపాక పరిసర ప్రాంతాల్లో రోడ్లు,పరిసర ప్రాంతాలు క్లినింగ్,ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు.వీరి వెంట మండల,పట్టణ,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పివి కాలనీ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

**-పోలీసు ఎక్సైజ్ శాఖల సమన్వయం తో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలి**

**-ఏరియా యస్ ఓ టు జిఎం డి శ్యాంసుందర్ కి వినతిపత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నె బాబూ రావు**



**పినపాక/తరంగాలు**

పివి కాలనీ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ పోలీసు ఎక్సైజ్ శాఖల సమన్వయం తో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని కోరుతూ మణుగూరు సామాజిక సేవకులు కర్నె బాబురావు బుధవారం నాడు ఏరియా యస్ ఓ టు జిఎం డి శ్యాంసుందర్ కి, యస్ ఐ మేడ ప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పివి కాలనీ పరిధిలోని మల్లారం కాలనీ ఎస్ టి పి ప్లాంట్ (మురుగునీటి శుద్ధి కర్మాగారం) ఫిల్టర్ బెడ్ వద్ద, కూనవరం వాటర్ ట్యాంక్ వద్ద, కూలగొట్టిన క్వార్టర్ల వద్ద,పైలట్ కాలనీ ఎంవీటిసి సమీపంలో మరుగు ఉన్న ప్రాంతాలలో పగలనక రేయనక గంజాయి, సిగరెట్లు మద్యం సేవించే వారి సంఖ్య పెరిగిపోతోందనీ. ఈ ప్రాంతాలు అసాంఘిక కార్యకలాపాలకు వేదికలుగా తయారయ్యాయనీ ప్రత్యేకించి యువకులు చెడు అలవాట్లకు బానిసలవుతూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారనీ అవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా యువకులు రోడ్డు ప్రమాదాల బారిన కూడా పడుతున్నారన్నారు. ఇటీవల చోటు చేసుకున్న పలు రోడ్డు ప్రమాద సంఘటనలే అందుకు నిదర్శనం అన్నారు.. తల్లిదండ్రులను కూడా వీరు లెక్క చేయని పరిస్థితి. మద్యం మత్తులో కొంతమంది యువకులు మద్యం సీసాలను రోడ్లపైనే పగలగొట్టి తమ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారనీ. పోలీసులు పెట్రోలింగ్ కానీ ఇతరులు కానీ పట్టించుకోరు కనుక ఇతర ప్రాంతాల నుండి కూడా పి వి కాలనీకి వ్యసనపరులు తరలివస్తున్నారన్నారు. కొన్ని పాన్ షాపులలో చుట్టూ గ్రీన్ మ్యాట్ లు కట్టి కూర్చోవడానికి కుర్చీలు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేసి ధూమపానాన్ని మద్యపానాన్ని ప్రోత్సహిస్తున్నారని ప్రచారం జరుగుతోందన్నారు. గంజాయి సేవించే వారే కాకుండా అమ్మే వారి సంఖ్య కూడా కాలనీలో రోజురోజుకీ పెరిగిపోతోందనీ. ఇక బెల్ట్ షాపుల సంగతి మీకు తెలిసిందే కొంతమందికి బెల్టు షాపులు ఉపాధి కల్పనా కేంద్రాలుగా మారిపోయాయన్నారు. ఉదాహరణకు మల్లారం రైల్వే గేట్ నుండి సింగరేణి మెయిన్ చెక్ పోస్ట్ వరకు దారి పొడుగునా నేషనల్ హైవే రోడ్ల పక్కన హెూటళ్లలా కార్లు ద్విచక్ర వాహనాలతో మందుబాబులతో ఎంత సందడో చెప్పనక్కర్లేదు, మద్యం మత్తులో ప్రమాదాలకు కూడా పాల్పడుతున్నారు. రేపటి పౌరులైన విద్యార్థులు యువకులు వీటికి ఆకర్షితులవుతున్నారు. విష సంస్కృతికి బలైపోతున్నారాన్నారు. అసాంఘిక కార్యకలాపాలు మరియు దొంగతనాలు అరికట్టడానికి కాలనీలో మరియు ప్రధాన కూడళ్లలో అంబేద్కర్ పార్క్ వద్ద ఎస్ టి పి ప్లాంట్ వద్ద బొంబాయి కాలనీ సెంటర్ లో తక్షణమే సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని మఫ్టీలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని అసాంఘిక కార్యకలాపాలపై ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా మణుగూరు పోలీసు ఎక్సైజ్ శాఖల సమన్వయంతో సింగరేణి ఆధ్వర్యంలో కఠిన చర్యలు చేపట్టాలన ఆయన కోరారు.

# రైతు భరోసా,పంటల బీమా వెంటనే అమలు చేయాలి

**-జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**

రైతు భరోసా, సమగ్ర పంటల బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కమిటి సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమై 4 మాసాలు అవుతున్నా ప్రభుత్వం ఈ పథకాలు అమలు చేయటంలో విఫలమైందన్నారు. పెట్టుబడులు అందక రైతులు ఆందోళన పడుతున్నారని, పంటల దిగుబడిపై ప్రభావం చూపుతుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన కిసాన్ సమ్మాన్ యోజన రైతులకు ఉపయోగపడకపోగా, కంపెనీలకు లాభాలు తెచ్చి పెడుతుందని, తెలంగాణలో సమగ్ర పంటల బీమా పథకాన్ని రూపొందించాలని కోరారు. డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామాలకు గ్రామాలే జ్వరాలు, నొప్పులతో కునారిల్లుతున్నాయని, హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి వైద్య సేవలు విస్తృతపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. సత్తుపల్లిలో సిపిఐ (ఎం) జిల్లా మహాసభలు సిపిఐ (ఎం) పార్టీ జిల్లా మహాసభలు డిసెంబర్ రెండో వారంలో సత్తుపల్లి పట్టణంలో జరుగుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రకటించారు. జిల్లాలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టపరచటం, ప్రజా ఉద్యమాల రూపకల్పన ద్వారా ప్రజా పునాదిని పెంచే లక్ష్యంతో ఈ సభల్లో చర్చిస్తామన్నారు. దేశవ్యాపితంగా మహాసభల షెడ్యూల్‌ను పార్టీ కేంద్ర కమిటి ప్రకటించిందన్నారు. వచ్చే సెప్టెంబర్ నెలలో శాఖా మహాసభలు పూర్తిచేయాలని, అక్టోబర్‌లో మండలస్థాయిలో, డిసెంబర్ లోపు జిల్లా మహాసభలు, జనవరిలో రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జరుగుతాయని నున్నా వివరించారు.ప్రభుత్వాలు కుంటి సాకులతో రుణమాఫీని అమలు పరచటంలో కాలయాపన చేస్తుందని విమర్శించారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు షరతులు లేకుండా రుణమాఫీ అమలు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ మొదటి వారంలో రుణమాఫీ కోరుతూ పాదయాత్రలు చేయాలని నున్నా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, బండి రమేష్, వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, చింతలచెర్వు కోటేశ్వరరావు, జిల్లా కమిటి సభ్యులు, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

# డ్రైనేజీల వరకు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

- ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ సహకారం తప్పనిసరి
- మరి కొద్ది రోజుల్లో ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో మొక్కలు నాటి చూపిస్తాం
- బి టి పి ఎస్ నిధులతో డ్రైనేజీ వరకు రోడ్డు నిర్మించే ప్రయత్నం చేస్తాం
- పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు



**పినపాక/తరంగాలు**

ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది లేకుండా డ్రైనేజీ ఆక్రమిత భాగంలో ఉన్న ఆక్రమిత నిర్మాణాలను తొలగిస్తున్నామని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలియజేశారు. బుధవారం ఆయన పినపాక ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ ప్రత్యేక ప్రాజెక్టు కింద పనులు చేపట్టి ఈ బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలో ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్, ఈ ఏడూల్ల బయ్యారం గ్రామంలో, సీతంపేట గ్రామపంచాయతీ పరిధి లోని సీతంపేట నుండి పినపాక వరకు రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ భాగంలో ఉన్న నిర్మాణాలను తొలగిస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో ట్రాఫిక్ సమస్యను గతంలో గుర్తించి అనేక ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో రోడ్డుకు ఇరువైపులా 24 అడుగుల మేర డ్రైనేజీ వరకు పూర్తిగా ఆక్రమిత నిర్మాణాలను తొలగించామని తెలిపారు. కొంతమంది మరల డ్రైనేజీ కొలతల నుంచి బయటకు వస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు . దుకాణాలు వస్తే దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రోడ్లపై విపరీతంగా వాహనాలు నిలిచి ఉంటున్నాయని పోలీస్ సహకారం కచ్చితంగా తమకు కావాలని కోరారు. గతంలో ఈ ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన విషయం కూడా ఈ ప్రాంత ప్రజలకు తెలుసని మరల అటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగానే చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్లో గల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లామని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని ఎంపీఓ తెలియజేశారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో వాటర్ ట్యాంక్ తో పాటు, పబ్లిక్ మరుగుదొడ్డి నిర్మాణాలు కూడా త్వరలో చేపడతామని తెలియజేశారు. రోడ్డుకు ఇరువైపులా బాదం మొక్కలు ,కదంబ మొక్కలు నాటుతామని తెలియజేశారు.

# వికలాంగుల పోరాట సమితి జెండా ఆవిష్కరణ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

ఖమ్మం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ ముందు వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి హెచ్ పి ఎస్)జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఖమ్మం లో ఘనంగా పండగ వాతావరణం చేయడం జరిగినది.మందకృష్ణ మాదిగ అనేక ఉద్యమాలు చేసి వికలాంగులకు 200 పింఛన్ నుంచి 6000 పింఛన్ వరకు 10,000 మరియు 15000 పింఛన్ పెంచిన ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ,ఆరోగ్యశ్రీ రావడం గానీ,వికలాంగుల స్కూటర్లు గాని,వివాహ ప్రోత్సాహ బహుమతి కానీ,బ్యాటరీ సైకిల్ గాని, వికలాంగులకు లోన్స్ కానీ, అనేక పథకాలు వికలాంగులకు అందాయి. కేవలం వికలాంగుల హక్కుల పోరాటం సమితి వలెనే సాధించాం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య,కే శ్రీను, పాల్గొనడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ మహిళ అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి,జిల్లా అధ్యక్షులు బొజ్జ జీవరత్నం జిల్లా ఉపాధ్యక్షులు ఇనుప ఉపేందర్,గౌరవ అధ్యక్షులు వేముల ఉపేందర్, కార్యదర్శి గుదిబండలా సురేష్ రాజశేఖర్,జుర్రు రాష్ట్ర నాయుకులు పాలకిటి సీతారాములు, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఇరుకు భులక్ష్మి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీను,జల్లి రవి పాల్గొన్నారు.ముదిగొండ మండల అధ్యక్షులు గుంజులూరి రాంబాబు చింతకాని మండలం అధ్యక్షులు మోరం నాగేశ్వర్ రావు, తిరుమలాయపాలెం మండల మహిళా అధ్యక్షురాలు భారతి ,కూసుమంచి మండల కార్యదర్శి అదేపు వీరభద్రమ్ ముదిగొండ మహిళ విభాగం నుండి ఇనుప రాజీ పాల్గొన్నారు.

# మన తలరాతను మార్చేది డైరెక్ట్ సెల్లింగ్ ఇండస్ట్రీ

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

జీవితం ప్రతి ఒక్కరికి అవకాశం ఇస్తుంది,కొందరు అవకాశాన్ని గుర్తిస్తారు మరియు కొందరు దానిని విస్మరిస్తారు.

-అవకాశాన్ని ఎప్పుడూ అవకాశంగా చూసుకోండి, సందేహంతో కాదు

-ప్రపంచంలో రిస్క్ అనే పదం లేదు

1.ఇది పిరికివాళ్లు సృష్టించిన భ్రమ

2.విజయవంతం కాని వ్యక్తులు రిస్క్ అని పిలుస్తారు.

3.విజయవంతమైన వ్యక్తులు దీనిని అవకాశం అంటారు.

కంపెనీ స్టార్ట్ అయినపుడు అందరూ పట్టించుకోరు.అదే కంపెనీ జీరో నుండి హీరోగా మారినప్పుడు అందరం అంటాం.ఇది నాకు 3 నెలల క్రితమే తెలుసు,కానీ నేను జాయిన్ అవలేదు,అయి ఉంటే బాగుండేది.నేను కూడా కొంత డబ్బు సంపాదించి ఉండేవాడిని అని బాధ పడతాం ఏ కంపెనీ సక్సెస్ అవుతుందో మనకి తెలియదు.కానీ నేను ఒకటి చెబుతాను.ప్రేక్షకుడిగా ఉండి చూడటం కంటే, ఆటలో భాగమై ఆటగాడిగా ఆనందించడం మంచిది.అలాంటి ఆటలో భాగం అవ్వాలంటే వెంటనే శ్రీకారాయిల్ లో భాగం అయ్యి ఆటగాడిగా గెలవండి.నిజంగా ఒక రియల్ కంపెనీ కోరుకొనే వారు వెంటనే జాయిన్అవ్వండి.గురువారం నుండి వారం ప్రారంభం పరిగెత్తు గురువారం నుండి బుధవారం వరకు వారానికి 400/ల రూపాయల నుండి 40000/వేల రూపాయలు సంపాదించే గొప్ప అవకాశం శుక్రవారం సాయంత్రం బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు జమజేయబడతాయి.శ్రీ కారాయిల్ జ్యువలరీ ఆశయం పేదవాడిని ధనవంతున్నీ చేయడమే, ప్రతి పేదవాడిని ధనవంతుడు కావడానికి అవకాశం కలిపిస్తుంది శ్రీకారాయిల్ జువెల్లరీ. పేదవాడిగా పుట్టడం మన తప్పు కాదు,కానీ పేదవాడిగా చావడం మన తప్పే అవుతుంది.మొదటగా నీవు కదిలితే నీ వెనుకే ప్రపంచం కదులుతుంది.నేను రెడీగా ఉన్నాను మరి మీరు రెడిగా ఉన్నారా అయితే మీరు కూడా ఈ యొక్క అద్భుతమైన అవకాశాన్ని వినియోగించుకోనీ మీ తలరాతలను మార్చుకోనీ మీ కోరికలను లక్ష్యాలను నెరవేర్చుకోండి.

# ఆర్థిక సహాయం అందజేత

**-డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సౌజన్యంతో**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరుగ్రామంలోబుధవారం లోతుకుంట స్వామి కుమారుడు మణిచరణ్ అనారోగ్య కారణాల వల్ల మరణించాడు,వారి కుటుంబానికి 5,000/ ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు. లోతుకుంట స్వామి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ,మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు,జనరల్ సెక్రటరీ కోడితల కరుణాకర్,దమెర అంజయ్య,జకిడి నర్సిరెడ్డి, కొప్పుల బాల రాజు,బుర్ర శ్రీ శైలం, మహేష్,మధు,సీనుకాదరి నరేష్,వేముల ఎట్టయ్య,ఎర్ర సాయి,మాటూరి మెగులయ,రెబస్ నరేష్, బ్రహ్మయ్య చారి,కోపుల దాసు, నల్ల సత్తయ్య జినుకల బాల నరసింహ, వేముల నరసింహ,ఎర్ర శ్రీను బాసానిశీనివాస్, మరి ముత్యాలు సాయిలు,అంజయ,మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంతంలో బాల్య వివాహాన్ని చైల్డ్ లేబర్ అధికారులు బుధవారం ఉదయం అడ్డుకున్నారు. మేడ్చల్ జిల్లాకు చెందిన 15 ఏళ్ల బాలికకు జనగాం జిల్లా దేవరుప్పుల మండలం కదవెండి గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం నిశ్చయించారు.ఈ మేరకు వారి వివాహం వెంకటాపురం శ్రీ మత్స్యగిరి గుట్ట ఆలయ ఆవరణలో జరిపేందుకు ఏర్పాట్లు చేశారు.బాల్య వివాహ సమాచారంఅందుకున్న ఉన్నతాధికారులు స్థానిక యంత్రాంగాన్ని అప్రమత్తంచేశారు. దీంతో అధికారులు అక్కడకు చేరుకుని ఇరుకుటుంబాలు,పెద్దలతోమాట్లాడారు, బాలికకు 18 ఏళ్లు నిండకుండా వివాహం చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.దీంతో బాలికను భువనగిరి సఖి కేంద్రానికి తరలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ చైల్డ్ వెల్ఫేర్ అధికారి మత్యగిరి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ లాల్ తెలిపారు.

# షరతులు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలి

-షరతులు ఎత్తివేసి ఫీ అమలు చేయాలి
-సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ దగ్గర ధర్నా
-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్ :**

రెండు లక్షల వరకు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసి అమలులో అనేక నిబంధనలను విధించి రైతుల సంఖ్య కుదింపు చేయడం సరికాదని, షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ శంకరయ్యకు అందజేశారు. అనంతరం గుండెబోయిన రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు రోజుకో ప్రకటన చేయడంతో రైతుల్లో గంధర్లగోళం నెలకొందని. తుది విడత గడువు ప్రకటించి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు 22 లక్షల రైతు ఖాతాలను 17 933 కోట్లు జమ చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. ఎన్నికలు నాడు ఏకకాలంలో రెండు లక్షలు వరకు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి ఆచరణలో అనేక గొర్రెలు పెట్టి రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదన్నారు. రాష్ట్రంలో లక్షల రైతులు అనరులుగా ఉంటే కేవలం కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. ఇప్పటికీ అప్పుల పాలైన రైతులు బోవులను అమ్ముకున్నారని అటువంటి వారికి కూడా రుణమాఫీ చేయాలన్న. ఇప్పటికే రైతు వివరాలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయని. యూత్ రైతులకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో రైతులందరూ ఏకం చేసి ధర్నాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండె బోయిన రాజు, కాట సుధాకర్, నక్క యాకయ్య, వడ్లకొండ సుధాకర్, నల్లతీగల శీను, గంగరాజు ,వేల్పుల రవి, రామన్న, అజయ్, ఎండి శివసోద్దిన్, వడ్లకొండ రాజు, నీరెడ్డి, కొమరన్న, దుద్దుల రాజు, వేల్పుల సంపత, వేల్పుల చిన్న రాములు, పులి గిల్ల నాగరాజు సిపిఎం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు

**-కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ**





**తరంగాలు ప్రతినిధి/నూగూరు వెంకటాపురం**

కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ నుంచి గెస్ట్ హౌస్ వరకు 300 మంది యువతీ యువకులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి యువత, పోలీస్ సిబ్బంది పాల్గొనటం జరిగింది. తదుపరి కాఫెడ్ సంస్థలలో సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో కాఫేడ్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు , మానవ హక్కుల కమీషన్ అధ్యక్షులు క్రిస్టియన్ దాస్, (డిడబ్ల్యూఓ) స్వర్ణ లత లేనీన, సూపర్వైజర్ చంద్రకళ, డీసిఫీఓ ఓంకార్, ఫోనిక్ హరికృష్ణ, ఎల్సిఫీఓ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. కాఫేడ్ స్వచ్ఛంధ సంస్థ డైరక్టర్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ కి అలవాటు పడి మీ ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దు అని మీరు ఉన్నత చదువులు చదువుకుని మంచి ఉద్యోగాన్ని సంపాదించి మీ కుటుంబాన్ని మంచిగా చూసుకోండి అని తెలియ చేయటం జరిగింది. డిడబ్ల్యూఓ స్వర్ణ లత లెనిన్ మాట్లాడుతూ యువత నేటి భవిష్యత్తు కి ఏంతో అవసరం మీరు డ్రగ్స్ కి అలవాటు పడి మీ ఆరోగ్యాన్ని నాశనం చేసుకోవద్దని చెప్పడం జరిగింది. ఏజెన్సీ ప్రాంతం లో రోజు రోజుకి గంజాయి అక్రమ క్రయవిక్రయాలు సరిహద్దులు దాటి హద్దు మీరుతున్నాయి పల్లెల్లో రోజు రోజుకి గుప్పుమంటున్నాయి. మీరందరూ గంజాయి కి అలవాటు పడకండి అని తెలియ చేయటం జరిగింది. డీసిఫీఓ ఓంకార్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని తమ యొక్క బంగారు భవిష్యత్తు పాడు చేసుకోవద్దని గంజాయి వంటి మత్తు పదార్థాలు సరఫరా చేసిన సేవించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయిని హెచ్చరించారు గంజాయి కు సంబంధించిన ఎటువంటి సమాచారం అయినా పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి వెంకటాపురం వాజేడు మండలాలకు చెందిన 300 మంది యువతి యువకుల కాఫేడ్ స్వచంద సంస్థ సిబ్బంది మరియు పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం అనంతరం వాలీ బాల్ మరియు మ్యూజికల్ చైర్ వంటి క్రీడా కార్యక్రమాలు ఏర్పాటు చేయటం జరిగింది.

# లోకోస్ ఈఎంటి లను వినియోగించుకోవాలి

**–సెర్ప్–డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య**



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** స్వయం సహాయక బృందాలలో జరిగే లావాదేవీలను మరింత పారదర్శకంగా నిర్వహించుటకు గాను ప్రభుత్వం లోకోస్ యాప్ ను (లోకమంతా) దేశమంతటా ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని అందులో భాగంగానే తెలంగాణలో మొట్ట మొదటిసారిగా ప్రయోగాత్మకంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, వేలేరు మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఆన్లైన్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వర్ధన్నపేట సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య తెలిపారు. బుధవారం మండలంలోని ఉప్పరపల్లిలో గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లోకోస్ ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివో అధ్యక్ష కార్యదర్శులు, వివోఏలు ఎలక్ట్రానిక్ మాస్టర్ ట్రేన్నర్స్ (ఈఎంటిలు) కోరిన సమాచారం సంఘాల బ్యాంక్ పాస్ పుస్తకాలు, లేదా బ్యాంకు స్టేట్మెంట్, లావాదేవీల పుస్తకాలన్నీ అందుబాటులో ఉంచి, వేగవంతంగా పూర్తి చేయుటకు సహకరించాలని కోరారు. ఈనెల 31 వరకు నిర్వహించే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అన్ని గ్రామాల గ్రామైక్య సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఆన్లైన్ నమోదు కార్యక్రమంలో ఓరుగల్లు మహా సమైక్య ఇఎంటి (ఎలక్ట్రానిక్ మాస్టర్ ట్రేన్నర్స్) నరేంద్ర చారి భాస్కర్ సదానందం వివో అధ్యక్షులు దాడి భవాని కట్ట రజిత సంధ్య వివో సహాయకురాలు మమత తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించండి

**–విద్యుత్ అమరవీరులకు నివాళు లర్పించిన వామపక్ష పార్టీల నాయకులు**



**తరంగాలు న్యూస్ తొర్రూరు**
బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. తొర్రూర్ మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం దగ్గర బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమ అమరవీరులకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హెూమ బిక్షపతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగయ్యలు మాట్లాడుతూ,2000 సం.లో విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో చనిపోయిన అమరవీరులు కామ్రేడ్ విష్ణువర్ధన్ రెడ్డి రామకృష్ణ బాలస్వామి ల స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని వారు అన్నారు.ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావటానికి ప్రయత్నిస్తే విద్యుత్ రంగం. ప్రభుత్వ రంగంలోనే ఉండాలి, ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ ఆనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. ఆనాటి పోరాటం, విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు క్రాస్ సబ్సిడీని పాలకులు ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలోని విద్యుత్‌ను లాగేసుకొని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. జి.ఎస్.టి.తో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిమీద దెబ్బ కొట్టారని వారు విమర్శించారు.రాష్ట్రంలో అధికారంలోకి చ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధి బృందం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటన చేసిందని, ఈ పర్యటనలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో తెలంగాణ అభివృద్ధి కోసం చర్చలు జరిపామని వారు ప్రకటించారని, అయితే వారు ప్రపంచ బ్యాంకుతో ఏం చర్చలు జరిపారు? ప్రపంచ బ్యాంకు ఏం సలహాలు ఇచ్చిందో తెలంగాణ ప్రజలకు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచ బ్యాంకు సాధారణంగా ప్రజలకు ఉచితంగా ఏమీ ఇవ్వవద్దని, పన్నులు విధించండని, సబ్సిడీలు ఎత్తివేయండని సూచనలు చేస్తుందని, అలాంటి సూచనలు ఏమైనా ముఖ్యమంత్రి గారు తీసుకున్నారా? అన్న విషయం తెలియజేయాలన్నారు. 24 ఏండ్లు గడుస్తున్నా ఆనాటి విద్యుత్ పోరాట దృశ్యాలు కండ్ల ముందే మెదలాడుతున్నాయని అన్నారు. ఆనాటి ఘటన యాదృచ్ఛికమైనది కాదని, ప్రభుత్వ విధానాలకు సంబంధించినదని చెప్పారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. నేడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. సంస్కరణలు, ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందని, విద్యుత్ అమరవీరుల సాక్షిగా ఆ బాధ్యతను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. విద్యుత్ పోరాటం, ముగ్గురు అమరవీరుల త్యాగాల వల్లే నేటికి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచాలంటే పాలకులు భయపడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం పడుతోందని అన్నారు. ప్రపంచ బ్యాంకు షరతులకు తలగ్గి పేద, మధ్యతరగతి ప్రజలపై బారాలు వేస్తే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బందు మహేందర్, మండల సహాయ కార్యదర్శి కిరణ్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు, సిపిఎం మండల నాయకులు కొత్త వెంకటరెడ్డి, దొమ్మటి సోమయ్య, తిమ్మిడి రవి, గణపురం లక్ష్మణ్, యాకూబ్ , ఉడుగుల వేణు, వెంకన్న, మల్లయ్య, సాంబయ్య, ఎల్లయ్య, ,తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడిలో గాయపడిన గ్రామపంచాయతీ కార్మికుడు

**–వీధి కుక్కలను చూసి భయభ్రాంతులకు గురవుతున్న చిన్నపిల్లలు ఆడవారు వృద్ధులు...**
**–వీధి కుక్కల దాడులు ఎన్ని జరిగినా పట్టించుకోని సంబంధిత అధికారులు...**
**–కుక్కల దాడి నుంచి ప్రజలను కాపాడేది ఎవరు...?**



**తరంగాలు న్యూస్ తొర్రూర్**
గ్రామపంచాయతీ కార్మికుడి పై వీధి కుక్కలు దాడి చేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో చోటుచేసుకుంది... ఏల్పుకొండ శ్రీను , వయస్సు (38)సం... అనే యువకుడు పై వీధి కుక్కలు దాడి చేశాయి... గ్రామపంచాయతీ పనులలో భాగంగా గ్రామంలోని సైడ్ కాలువలు శుభ్రం చేస్తుండగా వెనుక నుండి వీధి కుక్కలు ఒక్కసారిగా మీద పడి తొడపై కరిచాయి... పక్కనే ఉన్న తోటి కార్మికులు కట్టలతో బెదిరించడం వల్ల అక్కడి నుండి కుక్కలు వెళ్లిపోయాయి... వెంటనే తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పటల్ కి తీసుకువెళ్లి చికిత్సను అందించారు... ఇలాంటి వీధి కుక్కల దాడులు ఎన్నో జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటన కూడా ఉన్నాయి... చిన్నపిల్లలపై ఆడవారిపై వృద్ధులపై దాడి చేసిన సంఘటనను వివిధ పత్రికల్లో న్యూస్ ఛానల్ లో ప్రచురించిన కూడా సంబంధిత అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారని ప్రజలు వాపోతున్నారు... రోజురోజుకీ వీధి కుక్కలు పేరుగుతూనే ఉన్నాయి, వీటిని నియంత్రించే వారు ఎవరు ...? అని సామాన్య ప్రజలు వాపోతున్నారు... ఇకనైనా వీధి కుక్కలను అరికట్టి తమ ప్రాణాలు కాపాడాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# పల్లెర్ల గ్రామంలో ఘనంగా బోనాల పండుగ





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో పాటి మీది ముత్యాలమ్మకు బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ముత్యాలమ్మ వారికి దూప దీప నైవేద్యాలతో డప్పు చప్పులతో బోనం అమ్మవారికి సమర్పించారు. భక్తులు తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ నాయిని నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్స్ లోడి వెంకన్న, లోడి శ్రీహరి, కొమ్ము రాజు, అంబోజు ఉషమ్మ, వస్తుపుల నిర్మల, పెద్దగాని వెంకటయ్య, సోలిపురం నరసింహారెడ్డి, నాయిని లావణ్య రెడ్డి, కారోబార్ నోముల స్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది మేడి యాదయ్య, కనుకుంట్ల రామ నరసయ్య, కానుకుంట్ల వెంకటయ్య, కొమ్ము ఉమా, కొమ్ము అనసూర్య, మోత్కూరు పద్మ, వస్తువుల పాపయ్య, లోడి శ్రీకాంత్ , గ్రామ యువత, మహిళ భక్తులు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

# స.హ.చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్లం వెంకటేశం



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు బుదవారం జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మల్లం వెంకటేశం కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లం వెంకటేశం మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ కు, జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు కు,రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ కు, జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ కు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు.సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురా స్రవంతి,మాదగోని శ్రీనివాస్ గౌడ్, పందుల రాజు గౌడ్, బత్తుల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# ఎవరెన్ని కుట్రలు చేసినా చివరికి న్యాయమే గెలిచింది

**–ఎమ్మెల్సీ కవిత బెయిల్ మంజూరు పై బిఆర్ఎస్ నాయకుల సంబరాలు**



**తరంగాలు ప్రతినిధి /రాయపర్తి :**
ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసి రిమాండ్ చేసి ఐదు నెలల తర్వాత బెయిల్ రావడంతో మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు.బీఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు, జైలు కొత్త కాదని ఎవరెన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ పార్టీ ఔన్నత్యాన్ని తగ్గించలేరని అన్నారు. కుట్రపూరితంగా కవితను జైలుకు పంపినప్పటికీ చివరికి న్యాయమే గెలుస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల నుంచి దూరం చేయడం ఎవరికి సాధ్యం కాదని, బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల మధ్యలో అనే విషయాన్ని మర్చిపోవద్దు అన్నారు. రానున్న రోజుల్లో కేసీఆర్ ఆధ్వర్యంలో మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతామని, ఇకపై వచ్చే ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, బిసి సెల్ అధ్యక్షుడు చెవ్వు కాశి నాథం,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు చిన్నల ఉప్పలయ్య, పోగులకొండ వేణు, ఐత కుమార్, చందు రామ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత రాజు, పిరని వెంకన్న, ఐత రాకేష్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ ఎస్ఐ బదిలీ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల ఎస్సై ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి బదిలీ అయ్యారు. ఆయన హైదరాబాద్ బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బదిలీ అయ్యారు. బాలాపూర్ ఎస్ఐ దొమ్మేటీక నాగరాజు బదిలీపై మోత్కూర్ ఎస్సైగా ఇక్కడికి రానున్నారు. ఎస్ఐ నాగరాజు బాలాపూర్ బదిలీకి ముందు ఆత్మకూరు (ఎం) మండలంలో ఎస్ఐగా విధులు నిర్వహించారు .

# దేశంలో అనేక సమస్యలకు సరైన పరిష్కార మార్గాలు చూపింది సిపిఎం






**- సిపిఎం రాష్ట్ర నాయకులు సోమయ్య**

తరంగాలు ప్రతినిధి/ వరంగల్: భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఈ దేశంలోని అనేక దీర్ఘ కాలిక సమస్యలకు సరైన పరిష్కార మార్గాలు చూపించిన పార్టీగా ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని ప్రజల పక్షాన నికరంగా నిలబడిందని సిపిఎం రాష్ట్ర నాయకులు పి.సోమయ్య అన్నారు. వరంగల్ రామన్నపేట రఘునాథ్ కాలనీ సిపిఎం కార్యాలయంలో వరంగల్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజున సిపిఎం పార్టీ కార్యక్రమం, అనే అంశంపై రాష్ట్ర నాయకులు పి సోమయ్య పాఠాన్ని బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్సిజం లేనిజం ఆధారంగా దేశంలోని నిర్దిష్ట పరిస్థితులకు అంచనా వేసి వాటికి శాశ్వతమైన పరిష్కార మార్గాలు చూపెట్టినది సిపిఎం పార్టీ అని, భారతదేశంలో బూర్జువ పాలకవర్గాలు ఎప్పుడు ప్రజలను. మోసపూరిత విధానాలతో పాలిస్తూ నేటికీ దేశంలోని ఆకలి, దరిద్రం, యువతకు నిరుద్యోగం,కుల మత ప్రాంతీయ వాదం మహిళ లపై అణిచివేత రైతులు కార్మికులు, కూలీలు లాంటి వారు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రజా ఉద్యమాల ద్వారానే పాలకవర్గాలను ఎండగట్టి, ప్రజలకు అండగా నిలిచే పార్టీగా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు, దేశంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నదని అనేక రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చి విద్య,వైద్యం పట్ల ప్రజల ప్రయోజనాలు తీర్చగలిగే పరిపాలన అందించగలిగే పార్టీగానిలిచి, అదేవిధంగా ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్య ప్రజా ఉద్యమాలు వర్గ ఉద్యమాల ద్వారానే పరిష్కరించుకోవాలని ఆచరణలో ప్రజా సమస్యలకు పరిష్కార మార్గం చూపిందని నేడు యువత, మహిళలు విద్యావంతులు ప్రజలు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులకు సింగారబాబు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నలిగంటి రత్నమాల, ముక్కెర రామస్వామి జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్, సాగర్, ఎండి బషీర్ ఏరియా కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు. కందుకూరు రమేష్ దామర శ్రీనివాస్ బోయపల్లి బాలయ్య పులుమాటిశివ. సింగారపు సుమన్ జన్నుయాకయ్య. =.విజయ ఎండి షమీం, చెవుల శ్రీనివాస్, నల్ల శ్రీనివాస్,వినోద్, క్రాంతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన గవర్నర్



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని బుదవారం సాయంకాలం తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సందర్శించారు. గవర్నర్ వెంట తెలంగాణా రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క,నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, సిరిసిల్ల రాజయ్య, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఐ.ఏ.ఎస్,నగర మున్సిపల్ కమీషనర్ అశ్విని తానాజీ వాకడే, ఐ.ఏ.ఎస్ లు ఉన్నారు.ఆలయానికి విచ్చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు ఆలయ ఈ.ఓ శేషభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషు, వేదపండితులు,అర్చకులు పూర్ణకుంభం,మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా శ్రీగోకులంలోని గోవులకు గోగ్రాసం పెట్టి ఆదిశంకరాచార్యులను,వల్లభ గణపతిని దర్శించి ఆలయంలో అమ్మవారికి ప్రదక్షిణ జరిపి ధ్వజస్తంభం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారి సన్నిధానంలో కూర్చుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం గవర్నర్,మంత్రులకు, ప్రముఖులకు మహదాశీర్వచనం నిర్వహించి శేషవస్త్రములు బహుకరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమీషనర్ టి. శ్రీకాంతారావు,అసిస్టెంట్ కమీషనర్ రామల సునీత తదితరులున్నారు.

## ఘనంగా శ్రీ కోటగండి మైసమ్మ తల్లి అమ్మవారి బోనాలు



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని మొగిలిచర్ల గ్రామంలోనీ శ్రీ కోటగండి మైసమ్మ తల్లి అమ్మవారికి శ్రావణమాసం బోనాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లోఆలయ వ్యవస్థాపకుడు బొట్టు రాజు గారి ఆధ్వర్యంలో శివసతులతో నిర్వహించడం జరిగింది.ఈ బోనాలు శ్రావణమాసంలో చివరి వారంలో ఘనంగా నిర్వహిస్తారు.మొగిలిచర్ల నుండి శ్రీ కోట మైసమ్మ తల్లి ఆలయం వరకు శివశక్తుకు బోనాలు ఎత్తుకొని డీజే పాటలతో శివసత్తుల విన్యాసాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి విచ్చేసి అమ్మవారికి బోనాల సమర్పించి పట్నాలు వేసి అమ్మవారికి కళ్యాణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రాజేంద్రప్రసాద్ చారి శివసత్తులు వెంకన్న వారి బృందం రమేషు,నాగరాజు,జిట్టి రాజు,దొండి వీరయ్య,అల్లి ఉపేందర్, కుమారస్వామి,కిరణ్,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి






**-తొర్రూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ పెద్దలు, మత పెద్దలు, నాయకులతో లో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించిన తొర్రూర్ డిఎస్పీ సురేష్**

తరంగాలు/ తొర్రూర్: ప్రజాక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొనిరాబోయే గణేష్ ఉత్సవాలు మరియు మిలాద్-ఉన్-నబీ పండగల దృశ్య మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు తొర్రూర్ సర్కిల్ లోని తొర్రూర్, దంతాలపల్లి, నెల్లికుదుర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ పెద్దలు, మతపెద్దలు, నాయకులతో



తొర్రూర్ డిఎస్పీ సురేష్ శాంతి సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తొర్రూర్ డిఎస్పీ సురేష్ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలకు మరియు మిలాద్-ఉన్-నబీ పండుగలకు సంబంధించి పలు సూచనలు చేయడమైనది. రాబోయే అన్ని పండుగలు ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు.సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వదంతులు నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలొ తొర్రుర్ సీఐ జగదీష్,తొర్రుర్ ఎస్.ఐ1 ఉపేందర్,తొర్రుర్ ఎస్.ఐ2 రాంజీ నాయక్, నెల్లికుదురు ఎస్.ఐ రమేష్ బాబు, దంతాలపల్లి ఎస్.ఐ రాజు, నర్సింహులపేట ఎస్.ఐ సురేష్, మతపెద్దలు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులు సమన్వయంతో లక్ష్యాలను పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి

జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల విషయంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో ఎంపీడీవోలు,తహసీల్దార్లతో శాఖల వారీగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం గ్రామ పంచాయతీల వారీగా ఓటరు జాబితాలను సకాలంలో సిద్ధం చేయాలని, ఇప్పటివరకు జిల్లాలో ఆశించిన స్థాయిలో పని జరుగుతుందని అన్నారు.జాబితా తయారీలో ఎక్కడా పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న నేపథ్యంలో గ్రామాల పరిధిలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. వారంలో రెండుసార్లు తప్పకుండా శానిటేషన్ పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. డెంగ్యూ, చికెన్ గునియా,వైరల్ ఫీవర్స్ ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామాలలో తక్కువ ఖర్చుతో ప్రత్యేక ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వెనుకబడిన మండలాలు దీనిపై దృష్టి సారించాలన్నారు. ఈనెల 31 వరకు గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల పరిధిలో ఉన్నటువంటి కోనోకార్పస్ మొక్కలను తొలగించి వాటి స్థానంలో పగోడా తదితర మొక్కలను నాటించాలని అధికారులకు చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని, వాటి లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యశాఖ అధికారులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని చెప్పారు. జిల్లాలో మందుల కొరత ఉన్నదని తన దృష్టికి వచ్చిందని దీని విషయంలో అధికారులు తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల విషయంలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తెస్తే వాటి విషయంలో నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విద్యాచందన, డిపిఓ చంద్రమౌళి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల క్రీడలను ప్రారంభించిన.

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**





తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /జిల్లాలోని

ప్రకాశం స్టేడియంలో ప్రభుత్వ ఉద్యోగుల క్రీడలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్చంద్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా జాతీయ క్రీడా ఉత్సవం జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామ రెడ్డి అధ్యక్షత వహించారు. ప్రతి ఒక్కరూ విధిగా క్రీడల్లో పాల్గొనాలని దానివల్ల మానసిక శారీరిక దృఢత్వం ఏర్పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్రీడలలో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, త్రో బాల్, చెస్ మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్ టగ్ ఆఫ్ వార్, 100 మీటర్స్ వాక్,, మరియు పరుగు పందెం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ముద్విన్ గ్రామంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**కడ్తాల్ తరంగాలు**

కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో గౌడ సంఘం అధ్వర్యంలో శ్రీ కాతమయ్య స్వామి బోనాల పండగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుదవారం మహిళలు బోనాలను అలంకరించుకుని పోతురాజుల విన్యాసాల మధ్య బోనాలను ఊరేగింపుగా శ్రీ కాటమయ్య ఆలయానికి చేరుకొని స్వామివారికి నైవేద్యం సమర్పించి. పూజలు చేశారు. ఈ వేడుకల్లో గౌడ సంఘం నాయకులు గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## పేదింటి వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 21000/ ఆర్థిక సాయంతో పాటు పట్టు చీర



**కడ్తాల్ తరంగాలు**

పేదింటి వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ కొండంత భరోసాని ఇస్తుంది. ఈరోజుల్లో ఆడపిల్ల పెళ్లి చేయాలంటే గగనం అవుతున్న తల్లిదండ్రులకు తానున్నానని ధైర్యాన్ని కల్పిస్తుంది. వెయ్యి అబద్దాలాడైనా ఆడపిల్ల పెళ్లి చేయాలంటారు పెద్దలు ఇదే సామెతను అక్షరాల నిజం చేస్తుంది రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్. పేదోడింట్ల ఆడపిల్ల వివాహం ఉందని తెలుసుకుంటే చాలు ఆ అమ్మాయి వివాహానికి పెళ్లి ఖర్చుల నిమిత్తం 21000 తో పాటు పట్టు చీర పంపిణీ చేస్తుంది. అందులో భాగంగా ఈరోజు కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండ గ్రామపంచాయతీ పరిధిలోని పోచమ్మ గడ్డ తండకు చెందిన కీర్తిశేషులు జర్పుల శాంతి పాండు దంపతుల కూతురు జర్పుల గీత వివాహానికి 21000 ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం తో పాటు పట్టుచీరను ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ శారద దంపతుల చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో శంకర్ కిషన్ జగన్ వినోద్ చిత్రా లక్ష్మి సోనా లాలీ అనిత కవిత తండ పెద్దలు నాయకులు పాల్గొన్నారు

## ఘోర రోడ్డు ప్రమాదం



**పెద్దమందడి తరంగాలు**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామ స్టేజ్ వద్ద వనపర్తి డిపోకి చెందిన TS 32 T5577 ఆర్టిసి బస్సు పామిరెడ్డిపల్లి పల్లి గ్రామానికి చెందిన బోయ అశోక్, బోయ చందు TS 07 EF 4528 ద్విచక్ర వాహనంపై వనపర్తికి వెళుతుండగా ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. అతివేగంతో వెళుతున్న ద్విచక్ర వాహనం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అక్కడున్న ప్రజలు అంటున్నారు.

## మైసిగండిలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**కడ్తాల్ తరంగాలు**

కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో బోనాల పండగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుదవారం తెల్లవారుజామున అమ్మవారికి అభిషేకం, పూజలు చేశారు. గ్రామంలోని ప్రధాన వీధులగుండా మహిళలు బోనాలు ఊరేగించి మైసమ్మతల్లికి సమర్పించారు. ఈ వేడుకల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టి పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కమ్లీ మొత్య నాయక్, మాదారం యాదగిరి గౌడ్, నాయకులు యట నరసింహ, బిక్య నాయక్ బిచ్చ నాయక్, బాల్ రాజు, శేఖర్ గౌడ్, పుల్లయ్యగౌడ్, శేషయ్య గౌడ్, శ్రీరాములుగౌడ్, మదారం విజయ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# 100 పడకల ఆసుపత్రిగా మార్చేది ఎప్పుడు...?

**-30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతుల కరువు**

**-తొర్రూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో 24 గంటల సర్వీస్ అందేది ఏప్పుడు**

**-గవర్నమెంట్ హాస్పిటల్ లో కనీస ఇక్యుమెంట్స్ లేక... ప్రవేట్ హాస్పిటల్లు లక్షలు కూడా పెట్టుకుంటున్నారు**

**-పేద ప్రజలకు పూర్తిగా ప్రభుత్వ వైద్యం అందేది ఎప్పుడు...?**

**-సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న ప్రజలు**




**తరంగాలు /తొర్రూర్:**

గవర్నమెంట్ హాస్పిటల్ లో కనీస ఇక్యుమెంట్స్ లేకపోవడం వలన ప్రజలకు సరైన వైద్యం అందించడం లేదని స్థానికులు చర్చించుకుంటున్న సంఘటన తొర్రూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోటుచేసుకుంది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 30 పడకల ఆసుపత్రిగా చెప్పుకోవడమే తప్ప...కనీసం 10 పడకల ఇక్యుమెంట్స్ కూడా రాకపోవడం గమనార్హం. తొర్రూరు మండల కేంద్రంలో దాదాపు సుమారుగా 50 వేల పై చిలుకు ఉన్న జనాభాకు సరైన గవర్నమెంట్ హాస్పిటల్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని బాధితులు, స్థానికులు చెప్పుకొస్తున్నారు. గర్భిణీ స్త్రీలు, యాక్సిడెంట్ కేసులు, డయాలసిస్, క్యాన్సర్, డెంగ్యూ జ్వరం, సీజనల్ వ్యాధులు ఇలాంటి చాలా రకాల వ్యాధులతో గవర్నమెంట్ హాస్పిటల్ నీ సందర్శించగా ఎలాంటి ఇక్యుమెంట్స్ లేక దాదాపు 50 శాతం మందిని మహబూబాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలలో ఉన్న హాస్పిటల్ కి రెఫర్ చేయడం వలన సుమారు 50 నుండి 70 కిలోమీటర్ల దూరం ఉన్నందువలన అంత దూరం ప్రయాణించే లోపు ప్రాణాలు ఉంటాయో పోతాయో తెలియక ప్రవేట్ హాస్పిటల్ ని సందర్శించడం వలన ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలు సొమ్మును కూడా పెట్టుకుంటూ అమాయకపు ప్రజల దగ్గర డబ్బులు దండిగా తీసుకుంటూ లక్షలు కూడా పెట్టుకుంటున్న కూడా డివిజన్ కేంద్రమైనటువంటి తొర్రూరు పట్టణ కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో కనీస వసతులు ఏర్పాటు చేయకపోవడం గమనర్హం. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఇలాంటి పేద ప్రజలను పీడిస్తున్న వారిపై చర్యలు తీసుకొని పేద ప్రజలకు వైద్యం అందేలా 100 పడకల గవర్నమెంట్ హాస్పటల్ ని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

**30-09-2023 వంద పడకల ఆసుపత్రి మంజూరు**

గత 11 నెలల క్రితం వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేసి ఇప్పటివరకు హాస్పటల్ కి సరైన స్థలం కేటాయించకపోవడం గమనర్హం. ఇప్పటికైనా సరైన స్థలం కేటాయించి 100 పడకల ఆసుపత్రిని నిర్మించి పేద ప్రజలకు వైద్యం అందేలా చూడాలని, ఇబ్బంది పడుతున్న ప్రజలను ఆదుకోవాలని, ప్రవేట్ హాస్పిటల్ లో డబ్బులు పెట్టలేక ప్రాణాలు కోల్పోతున్నా అమాయకపు ప్రజలను కాపాడాలని బాధితులు, రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా 100 పడకల హాస్పిటల్ పై శ్రద్ధ పెట్టి పేద ప్రజలకు త్వరగా వైద్యం అందించే విధంగా ఏర్పాటు చేయాలని స్థానికులు, రోగులు, బాధితులు చెప్పుకొస్తున్నారు.




# కామారెడ్డి డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలి

**- ప్రజా సంఘాల డిమాండ్**

**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి**

బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించి ఎన్నికలు జరపాలని చాపర్తి కుమారస్వామి రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గీసుకొండ మండల కేంద్రంలో ఆమరణ దీక్ష కొనసాగిస్తున్నాడు. దీనికి సంఘీభావంగా తెలంగాణ రైతు సంఘ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ అధ్యాపకులు వచ్చేసి పూలదండతో సత్కరించిన డాక్టర్ కే వీరస్వామి అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వివిధ పాత జిల్లా కేంద్రాలలో బహిరంగ సభలు జరిపి అనేక శిక్షణల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో వాగ్దానాలు చేసింది వాటిలో ముఖ్యమైనది బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ దీనినే కామారెడ్డి డిక్లరేషన్ అని కూడా అంటారు దీనికి రాహుల్ గాంధీ హాజరై కుల గణన చేస్తూ జనాభా నిష్పత్తి కనుగుణంగా అన్ని వర్గాలకి ఫలాలు అందేటట్లు కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నాడు అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలైనా ఇంతవరకు బీసీల రిజర్వేషన్ల మీద ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు దాంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ ప్రజలందరూ ఆందోళనకు గురై వివిధ మార్గాలలో నిరసనలు తెలుపుతున్నారు వాటిలో భాగంగానే చాపర్తి కుమారస్వామి గాద్దే గీసుకొండ గ్రామంలో నాలుగో రోజుకు ఆమరణ నిరాహార దీక్ష చేరుకున్న సందర్భంగా ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక ప్రకటన చేసి ప్రజల్లో ఉన్న ఆందోళన తగ్గించడం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉంది లేకుంటే అది కాంగ్రెస్ పార్టీ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని నొక్కి సత్యానించారు తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర నాయకులు సోమ రామమూర్తి మాట్లాడుతూ బీసీ ప్రజల న్యాయమైన డిమాండ్ అది కూడా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చమని అడిగితే వారిని ఇబ్బందులకు గురిచేసి హైదరాబాదు నుండి గీసుకొండకు అర్ధరాత్రి తీసుకువచ్చి వాళ్ళ ఇంట్లో పడేసి ఏం చేసుకుంటారు చేసుకోండి అని పోలీసులు దురుసుగా ప్రవర్తించడం అప్రజా స్వామీకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డి బి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుంచు రాజేందర్,జిల్లా అధ్యక్షుడుమాదాసి సురేష్,తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక అర్బన్ కమిటీ, ఐతం నగేష్, దేవేందర్ రెడ్డి, ఎండి అంకుష్ వాలి, ఆనంద్, హాజీ, గొప్ప బోయిన రాజు, దార సూరి అలాగే బీసీ బహుజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ధర్మపురి రామారావు తదితరులు పాల్గొన్నారు.



## కేయూ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**



కాకతీయ యూనివర్సిటీలోని హ్యూమనటిస్ బిల్డింగ్ లో పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అసోసియేషన్ ప్రెసిడెంట్ గా సోల్తి కిరణ్ గౌడ్ జనరల్ సెక్రెటరీగా డాక్టర్ కె నాగేశ్వరరావు ఉపాధ్యక్షులుగా డాక్టర్ సుభాష్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ విజయ్ కుమార్ ట్రెజరర్ గా డాక్టర్ కె వి ఎస్ నరేందర్ అడ్వైజర్ గా డాక్టర్ ఎంకే సుమంత్ డాక్టర్ ఓ మోహన్ కోఆర్డినేటర్ గా రాజేంద్రప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికల కావడం జరిగింది ఈ సందర్భంగా సోల్తి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలోని పార్ట్ టైం లెక్చరర్స్ అందరి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ఫుల్ వర్క్ లో ఉన్న ప్రతి పార్ట్ టైం అధ్యాపకులకు ఎస్ ఎఫ్ సి రెగ్యులర్ అని తేడా లేకుండా కన్వర్షన్ కోసం యూనివర్సిటీ ఉన్నతాధికారులు ప్రభుత్వ పెద్దల ప్రజా ప్రతినిధుల సహాయ సహకారంతో మన సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## అచ్చంపేటలో దొంగల హాల్ చల్



**అచ్చంపేట తరంగాలు**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీలోని వివిధ కాలనిలలో వరుస దొంగతనాలు జరుగుతుండటం, దొంగల హాల్ చల్ తో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వారం రోజుల లోపే మూడు ఇండ్లలో దొంగలు చొరబడి వెండి, బంగారు, నగదును దోచుకెళ్లారు..పట్టణంలోని సాయి నగర్ కాలనీలో గత శుక్రవారం దొంగలు చొరపడి బంగారు, నగదును దోచుకెళ్లగా. తాజాగా గత రాత్రి పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ లో రెండు ఇళ్లలో దొంగలు చొరపడి 2 కేజీల వెండి, 4 తులాల బంగారం, 20 వేల నగదును దోచుకెళ్లగా... మరో ఇంట్లో తులం బంగారం, 20 తులాల వెండి గొలుసులు, ఆధార్ కార్డులు, బ్యాంకు పాస్ బుక్కులను ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. ఈ మేరకు జిల్లా కేంద్రం నుండి వచ్చిన క్లూస్ టీం పోలీసులు దొంగల ఆనవాళ్లను కనుగొనేందుకు ఆధారాలను సేకరించారు. అచ్చంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దొంగల కోసం వేటను ప్రారంభించారు..

Printed,Published [redacted]vened by GADDAM NAGARAJU & Printed at ,arun[redacted]ication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyder[redacted] RNI. NO TELTEL/2022/83463 & Published at [redacted]
.HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com